
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 30, జూలై 2025 | 16 పేజీలు






16లో...

## రేషన్ కార్డుల పంపిణీ నిరంతరం కొనసాగుతుంది

నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి

# వ్యవసాయ రంగానికి.. పెద్దపీట





**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, జూలై 29**

వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేసిందని భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి పంచవర్ష ప్రణాళిక లోనే తొలి ప్రధాని నవ భారత నిర్మాత పండిట్ జవహర్ లాల్ నెహ్రు ఆధునిక దేవాలయాలకు అంకురార్పణ చేశారని, నెహ్రు వేసిన పునాది ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర ప్రధాయిని గా మారిందని గుర్తు చేశారు. దేశం కోసం ప్రాణాలు బలిదానం చేసిన దివంగత ప్రధాని ఇందిరా గాంధీ చేతుల మీదుగా ప్రారంభమైన నాగార్జున సాగర్ ప్రాజెక్టు అని వివరిం చారు. మంగ ళవారం ఆయన జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడారు.

- నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
- ఉమ్మడి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించేందుకు కృషి చేస్తా
- జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్
- సాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసిన మంత్రులు

**గత ఖరీఫ్, రబి సీజన్ లో 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మీదట ఖరీఫ్, రబీ సీజన్ లతో పాటు ప్రస్తుత ఖరీఫ్ కు సమృద్ధిగా కృష్ణా జలాశయాలు నిండు కుండలా ఉన్నాయన్నారు. ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని, నిర్దిష్ట షెడ్యూల్ కు ముందే ఎడమ కాలువ ద్వారా మూడు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసి రైతాంగానికి ప్రభుత్వం బాసటగా నిలిచిందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క.ల నేతృత్వంలో రాష్ట్రంలో ధాన్యం దిగుబడి రికార్డు సృష్టించిందని వివరించారు. సమిష్టి నిర్ణయాలతో పోయిన సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్ లు కలిపి

2 లో..

# లిఫ్ట్ నిర్వహణ.. అస్తవ్యస్తం



**మిర్యాలగూడ. జులై 29 ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రాంతంలోని అన్ని సాగునీటి వనరుల నిర్వహణ ప్రభుత్వమే చేపట్టాలని అందులో భాగంగానే నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలోని ఎడమ కాలువ క్రింద నిర్వహిస్తున్న ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహిం చాలని పలుమార్లు పాలకులకు మొరపెట్టుకున్నప్పటికీ ఫలితం శూన్యం. దీంతో రైతులు ఆయా ఎత్తిపోతల పథకాల కింద సాగుతున్న వ్యవసాయ భూములకు ఎడమ కాలువ కింద సాగు చేస్తున్న పంట పొలాలకు ఈనెల 20న సాగు నీరు విడుదల చేసినప్పటికీ ఆయా ఎత్తిపోత పథకాలు పరిధిలో కాలువల్లో షిల్ట్ పేరుకుపోవడం,మోటార్ల మరమ్మత్తులు,

2 లో..

**అధికారుల పర్యవేక్షణ లోపం..రైతుల పాలిట శాపం మరమ్మతులు లేక అందని సాగునీరు**

# ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవాలు జరిగేలా చూడాలి



2వ పేజీలో..

**కలెక్టర్ తేజస్ నందులాల్**

**చిలుకూరు జులై 29 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆస్పటల్ లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అక్కస్మికంగా తనిఖీ

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ఆలేరు జులై 29 ప్రభాతవార్త**

ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఓపీ, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్ పేషంట్



2లో..

# కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి పెద్దపీట

**(మొదటి పేజీ తరువాయి..)**

281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించామని, ఇది యావత్ భారతదేశము లోనే అరుదైన రికార్డ్ సృష్టించిందన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు విస్తీర్ణం 22.12 లక్షల ఎకరాలు కాగా తొలి ప్రధాని నెహ్రూ గారితో పిలువ బడుతున్న కుడి కాలువ ఆయకట్టు 11. 74 లక్షల ఎకరాల ని, మలి ప్రధాని దివంగత లాల్ బహుదూర్ శాస్త్రి పేరుతో పిలువబడుతున్న ఎడమ కాలువ విస్తీర్ణం 10.38 లక్షల ఎకరా లని చెప్పారు.అందులో తెలంగాణా భూభాగంలో 6.30 లక్షల ఎకరాలకు ఆంధ్రప్రదేశ్ భూభాగంలో 4.08 లక్షల ఎకరాల కు సాగునీటి తో పాటు త్రాగు నీరు అందిస్తున్న అతి పెద్ద ప్రాజెక్టు అంటూ కితాబునిచ్చారు. జిల్లాల వా రిగా చూస్తే నల్లగొండ జిల్లాలో 1.46 లక్షల ఎకరాలకు, సూర్యపేట జిల్లాలో 2.30 లక్షల ఎకరాలకు ఖమ్మం జిల్లాకు 2.54 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.1955 డిసెంబర్ 10 న తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్న ఈ ప్రాజెక్టు 1967 నాటికి స్పిల్ వే పను ల పూర్తి చేసుకుందని తెలిపారు.అదే సంవత్సరంలో దివంగత ప్రధాని ఇందిరాగాంధీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. 1974 నాటికి క్రస్ట్ గేట్లు పూర్తి చేసి పూర్తి స్థాయిలో నీటిని నిలువ చే యడం జరిగిందని, 2005 నాటికి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంలో స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకున్నామని, ఎడమ కాలువ పొడవు 180.75 కిలో మీటర్లు కాగా 21 వ బ్రాంచ్ కెనాల్ పొడవు 112.02 కిలో మీటర్లు అని, తెలంగాణా భూ బాగంలో 15,642 కిలో మీటర్లు విస్తరించి ఉన్నదని వివరిం చారు. ఆరుమార్లు శాసన సభ్యుడిగా ఒక మారు లోకసభ సభ్యుడి గా కృష్ణా పరివాహక ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహించడం అదృష్టం గా భావిస్తున్నానని పేర్కొన్నారు. రైతాంగం సమస్యలు తెలిసిన వాడి గా రైతులకు సమృద్ధిగా సాగు నీరు అందిస్తామని, కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వ హయాంలో సమృద్ధిగా సాగు నీరు అందిస్తామన్నారు. 30 వేల క్యూసెక్కుల నీటి వినియోగంతో సాగర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుండి 7 యూనిట్స్ లలో 700 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని, ఎడమ కాలువ నీటి వినియోగం తో 2 యూనిట్స్ లలో 60 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి కోసం తన వంతుగా ప్రభుత్వంతో చర్చించి సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో చర్చించి తగినన్ని నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా నల్లగొండ జిల్లాతో పాటు ఉమ్మడి నల్లగొండ లోని పలు ప్రాంతాల కు చెందిన రైతులు ఎంతో లబ్ధి చేకూరుతున్నారన్నారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ తది తరులు ఉన్నారు.

# లిఫ్టు నిర్వహణ అస్తవ్యస్తం

**(మొదటి పేజీ తరువాయి..)**

పైపులైన్ల లీకేజీ తదితర కారణాలతో ఎత్తిపోతల పథకాలకు సాగునీరు అందించలేని పరిస్థితి నెలకొందన్నారు. అందులో భాగంగానే మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి మండలం అన్నపురెడ్డిగూడెం వద్ద ఉన్న ఎల్ 11, 12 ఎత్తిపోతల పథకం పరిధిలోని 1706 ఎకరాల సాగు ప్రశ్నార్థకంగా మారింది. ఆయా ఎత్తిపోతల పరిధిలోని అన్నపురెడ్డిగూడెం, గోగువారిగూడెం, ఐలాపురం, కూర్య తండా తదితర గ్రామాల పరిధిలోని రైతులు సాగునీరందక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. ఎత్తిపోతల నిర్వహణలో భాగంగా అవసరమైన మరమ్మత్తులు, సిబ్బంది వేతనాలు, విద్యుత్ బిల్లుల చెల్లింపు తదితర సమస్యల నేపథ్యంలో వాటిని పట్టించుకునే అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండటంతో రైతుల బాధలు వర్ణానితీతంగా ఉన్నాయి. ఇవే కాకుండా నియోజకవర్గం ఎత్తిపోతల పథకాల నిర్వాహణపై పాలక పక్షం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు విమర్శలు వస్తున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఉత్తంకుమార్ రెడ్డి సంబంధిత శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఎత్తిపోతల పథకాల నిర్వహణపై ప్రభుత్వ పరంగా ఎలాంటి ప్రకటనలు చేయకపోవడం అవసరమైన చర్యలు తీసుకోకపోవడం పట్ల పాలమూరు రైతులు, రైతు సంఘాల నాయకులు విస్మయ వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు తక్షణమే స్పందించి ఎత్తిపోతల పథకాల నిర్వహణ మరమ్మతులు తదితర పనులపై దృష్టి సారించి ఆయా పథకాల పరిధిలో సాగు చేస్తున్న రైతులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు. అవసరమైన ప్రతిపాదనలు పంపాం... అనుమతులు వస్తే పనులు చేస్తాం: సాగునీటి ఏఈ దీక్షిత. ఎల్ 11,12 ఎత్తిపోతల పథకాల నిర్వాహణ అవసరమైన మరమ్మతులు తదితర పనులకు అవసరమైన ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపాము అనుమతులు వస్తే పనులు ప్రారంభిస్తాం.

# ప్రభుత్వ ఆస్పటల్ లోనే ప్రసవాలు జరిగేలా చూడాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

చేశారు. హాస్పటల్లోని ఓపి. రిజిస్టర్. ఏ ఎన్ సి రిజిస్టర్ పరిశీలించారు. సీజన్ వ్యాధుల పట్ల ముందస్తు పలు జాగ్రత్తలు వహించేలా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం పశువైద్యశాలను సందర్శించి వర్షాకాలంలో పశువులకు వాక్సిన్స్ వేయాలని సూచించారు. ముందుగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధ్రువ కుమార్. ఎంపీడీవో గిరిబాబు. డాక్టర్ సుశీల స్టాఫ్ నర్స్ రజిని పంచాయతీ కార్యదర్శి షరీఫ్ దిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి..)**

వార్డు, వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ తో పాటు, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రి లోని అన్ని రూమ్ లని పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఆసుపత్రి కి వచ్చిన రోగులతో మాట్లాడి జబ్బు నయమయ్యేందుకు మందులు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులు, వాక్సిన్ అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు.ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్పుటం టెస్ట్ తీసుకోవడానికి టెక్నీషియన్స్ లేక ఇబ్బంది భువనగిరి



ఆసుపత్రికి కి పంపవలసి ఉంటుందని వైద్యులు కలెక్టర్ తెలియజేయడంతో వెంటనే డి.ఎం.ఎచ్ ఓ తో మాట్లాడి వెంటనే టెక్నీషియన్ తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో పి హెచ్ సి డాక్టర్ భార్గవి, పి సి యాకన్న, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సర్వజ్ఞ లో ఉచిత దంత సంరక్షణ శిబిరం

**ఖమ్మం విద్యా విభాగం జూలై 29, ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలోని సర్వజ్ఞ ప్రాంగణంలో మంగళవారం ఉచిత దంత సంరక్షణ శిబిరం నిర్వహించారు. దంత వైద్య నిపుణులు ఈ శిబిరంలో విద్యార్థులు సిబ్బందికి ఉచిత దంత పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా ఖమ్మం మమత దంత వైద్యశాల నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ బి.వెంగళరావు మాట్లాడుతూ.. దంతాల సంరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, నోటి పరిశుభ్రత ప్రాముఖ్యత,సాధారణంగా ఎదురయ్యే దంత సమస్యలపై విలువైన సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డైరెక్టర్లు ఆర్.వి. నాగేంద్ర కుమార్ , నీలిమ ప్రసంగిస్తూ దంత సంరక్షణ ఆవశ్యకతను వివరించారు. దంతాలను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవడం ద్వారా సంపూర్ణ శారీరక శ్రేయస్సును ఎలా పెంపొందించుకోవచ్చో తెలియజేశారు.

# ఆటో కార్మికులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

**-ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**-మరుగుదొడ్ల మాటన పండ్ల అమ్మకాలా ..?**

**-ఆక్రమించినందుకు అధికారులు చోద్యం చూస్తుంటే ..**

**-ఆక్రమణదారులు మరింత తప్పటడుగులు వేస్తున్నారు..**

**-సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలి**

**-ప్రజాసంఘాల నాయకులు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

ఆటో కార్మికులకు అన్యాయం చేస్తే సహించేది లేదని, ఒకరి స్వార్థం కోసం అనేక కార్మికుల పొట్టకొట్టడం ఏ మాత్రం సమంజసం కాదని ప్రజాసంఘాల నాయకులు అన్నారు. మంగళవారం భద్రాచలం ఆటో జేఏసీ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులైన ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాధనపల్లి సతీష్, సీపీఐ(ఎం.ఎల్) మాసల్‌లైన్ నాయకుడు శివప్రశాంత్, మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్, మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిట్టి రాజారత్నంలు పాల్గొని మాట్లాడుతూ ... భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలను అనుకొని సులభ కాంప్లెక్స్ వద్ద ప్రజల యొక్క సౌకర్యం కొరకు వేలాదిమంది పాత మార్కెట్‌కు వస్తున్నటువంటి అందరి కోసం టాయిలెట్స్ నిర్మాణం చేపట్టడం అందరూ ఆహ్వానించదగిందని, అయినప్పటికీ ఆ సులభ కాంప్లెక్స్‌ను ఆనుకుని ఉన్నటువంటి సెప్టిక్ ట్యాంకును కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా ఆక్రమించి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, పటిష్టంగా ఇనుప వాటితో షెడ్డు నిర్మాణం చేపట్టడం చాలా దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌతమి ఆటో డ్రైవర్స్, ఓనర్స్ అందరు కూడా అక్కడ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా ప్రయాణికులను, వారి వారి గమన స్థలాలకు చేర్చడం జరుగుతుందని, అడ్డాను తీసివేయాలనే కుట్రతో కొంతమంది ఫుట్పాత్ మీద సులభా కాంప్లెక్స్ మొత్తాన్ని చుట్టూ ఆక్రమించేసి ఆర్థికంగా బలపడినటువంటి వారే వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు. వీరికి భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో అండదండలతో, ఎమ్మెల్యే అండదండలతో మేం చేస్తున్నామని వారే స్వయంగా చెప్పడం చాలా దారుణం అని వాపోయారు. ఇప్పటికైనా భద్రాచలం పట్టణంలో ఫుట్పాత్రులపై ఆక్రమించి బిల్డింగులు షెడ్లు వేసుకున్న వారి పైన అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

**-మరుగుదొడ్ల మాటున పండ్ల అమ్మకాలా ..?**

మరుగుదొడ్ల పక్కన ఫుట్‌పాతును ఆక్రమించుకున్న వ్యాపారులు పండ్లను విక్రయిస్తూ, అధిక మొత్తంలో పండ్లను దిగుబడి చేసుకుని పక్కనే మరుగుదొడ్లలో నిల్వ ఉంచుతున్నారని, ప్రజల ప్రాణాలపై పట్టింపులేకుండా, ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. ఇవేమి తెలియక పండ్లను కొనుగోలు చేసిన అమాయక గిరిజనులు, ప్రజలు వాటిని తిని అనారోగ్యానికి పాలయ్యే అవకాశం ఉందని అన్నారు. ఆక్రమించుకున్నప్పుడు అధికారులు చోద్యం చూడడం వల్లనే ఇప్పుడు మరింత తప్పటడుగులు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించాలని, సెప్టిక్ ట్యాంకును ఆక్రమించిన వారిని వెంటనే ఆ షాపు తొలగించాలని అక్కడ ప్రజలందరికీ నిలువ ఉండేలా బస్టాండ్‌ని నిర్మించాలని విలేకరుల సమక్షంలో కోరారు. లేనిపక్షంలో జేఏసీ ఆటో వర్కర్స్ యూనియన్ తరపున దశలవారీగా ఉద్యమాలు చేపడతామని వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో కుమ్మరపల్లి శ్రీను, చల్ల సుధాకర్, రాము, రవి, ఎస్కే పాషా, పాల్గొన్నారు.

# రేపు 31న జాబ్ మేళా

**జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

**ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ**

**ఖమ్మం, విద్యా విభాగం జూలై 29, ప్రభాతవార్త**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు జూలై 31న గురువారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఓయాసిస్ ఫర్టిలిటి కంపెనీ, హైదరాబాద్ లో ఒక ఫ్లోర్ కోఆర్డినేటర్ పోస్ట్, ఆర్ట్ కోఆర్డినేటర్ ఒక పోస్ట్, పేషెంట్ రిలేషన్ ఎగ్జిక్యూటివ్ 2 పోస్ట్ లు (మహిళలు), బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ (మేల్ ) 2 పోస్ట్ లు, అడ్మిన్ ఎగ్జిక్యూటివ్ (మేల్) ఒక పోస్ట్, ఒక పేషెంట్ కౌన్సిలర్ (మహిళలు) ఏదైనా డిగ్రీ విద్యార్హతతో, 2 స్టాఫ్ నర్స్ పోస్టులు ఏ.ఎన్.ఎం, జి.ఎన్.ఎం, బి.ఎస్సి నర్సింగ్ విద్యార్హతతో, 2 ఫార్మాసిస్టు పోస్ట్ లు డిప్లొమా లేదా డిగ్రీ ఇన్ ఫార్మసీ విద్యార్హత ఉండాలని అన్నారు. ఎంపికైన వారికి వేతనం 25 వేల నుండి 30 వేల వరకు ఉంటుందని అన్నారు.మధుకాన్ షుగర్, పవర్ ఇండస్ట్రీలో ట్రైనీ అసిస్టెంట్ (బి.ఏ/ బికాం), ట్రైనీ ( ఐటిఐ ఫిట్టర్), ట్రైనీ కెమిస్ట్ (బి.ఎస్సి కెమిస్ట్రీ), జిఈటి (బీటెక్) విద్యార్హతతో 24 పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని, వీటికి దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులకు 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు ఉండాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనం ఉంటుందని తెలిపారు.

# గంజాయి కేసులో ముగ్గురు నిందితులు అరెస్టు రిమాండ్

**నిందితుల వద్ద నుండి రూ. 30 వేల విలువైన 1.21 కేజీల గంజాయి, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం.. నల్లగొండ వన్ టౌన్ సిఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి**



**నల్లగొండ ప్రభాతవార్త జూలై 29:** అధికంగా వాడేవారు ఉన్నారని నమ్మించి తక్కువ మోతాదులో గంజాయిని ఎక్కువ ధరకు అని సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులను నల్లగొండ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. వారి వద్ద నుంచి సుకుమారు 30 వేల విలువైన గంజాయితో పాటు వారు వినియోగించిన రెండు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పూర్తి వివరాలను నల్లగొండ వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో వెల్లడించారు.బి ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ పట్టణంలోని కేశవరావు నగర్ జూబ్లీహిల్స్ కు చెందిన తల్లమల్ల శివ శంకర్, సికింద్రాబాద్లోని బేగంపేట ఎయిర్పోర్ట్ సమీపంలోని అన్నా నగర్కు చెందిన భక్తుల శబరి గిరీష్, నార్కట్పల్లి పట్టణంలోని రాఘవేంద్ర కాలనీకి యాసా భాను ప్రకాష్ రెడ్డిలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని మరో ముగ్గురు మరో ముగ్గురు పరారీలు లో ఉన్నట్టు తెలిపారు.నిందితులు తల్లమల్ల శివ శంకర్, భక్తుల శబరి గిరీష్ లు రాజస్థాన్లోని వివేకనంద గ్లోబల్ యూనివర్సిటీ నందు అగ్రికల్చర్ బీఎస్సీ పూర్తి చేశారనీ, అదే సమయంలో ఇద్దరు గంజాయికి అలవాటుపడ్డారన్నారు. నిందితుడు తల్లమల్ల శివ శంకర్, యాస భాను ప్రకాశ్ రెడ్డి లు ఇంటర్మీడియట్ నుండి స్నేహితులు. నిందితుడు శివశంకర్ తనకి గంజాయి అవసరం ఉన్నప్పుడల్లా అతని స్నేహితులైన శబరి గిరీష్ మరియు భాను ప్రకాష్ నుండి తీసుకొని వాడుకునేవాడు. శబరి గిరీష్ హైదరాబాద్ లోని ఫహత్ నగర్ నుండి గంజాయి తెచ్చుకునేవాడు. గత సంవత్సరం 2024 లో మార్కెట్ పోలీస్స్టేషన్ చేసిన పట్టుబడి చేసే గంజాయి కేసులో జైలుకు పంపినారు. అయినా కూడా అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. నిందితుడు శివశంకర్ నల్గొండ పట్టణంలో గంజాయి అలవాటు ఉన్న వారు చాలామంది ఉన్నారు అని వారికి గంజాయిని అమ్మి ఎక్కువ మొత్తంలో సొమ్ము చేసుకోవచ్చుని దురుద్దేశంతో, వారం రోజుల క్రితం ముగ్గురు నిందితులు కలిసి పాత్ నగర్ లోని ఒక మహిళ వయసు సుమారు 50 సంవత్సరాలు నుండి 1.5 కేజీల గంజాయిని కొనుగోలు చేసి నల్గొండకు తీసుకొని వచ్చారు. అందులో కొంత భాగాన్ని చిన్న చిన్న పాకెట్లుగా చేసి నల్గొండ పట్టణంలోని అవసరం ఉన్న కొంతమంది వ్యక్తులకు పాకెట్ ఎనిమిది వందల రూపాయలు చొప్పున అమ్మినారు. మిగిలి ఉన్న గంజాయిని ముగ్గురు వ్యక్తులు సమంగా పంచుకొని 28న నల్గొండ పట్టణంలో అమ్మడానికి వెళ్లామని చూస్తుండగా పోలీసులు నమ్మదగిన సమాచారం మేరకు వారిని పట్టుబడి చేసినారు. వారి వద్ద నుండి 1.21 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులు శివ శంకర్, శబరి గిరీష్ ల నుండి వారు ఉపయోగించిన రెండు స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుబడి చేసిన నల్గొండ వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు జూకూరి సైదులు, గోపాల్ రావు, సిబ్బంది షకీల్, సత్యనారాయణ, లింగస్వామి, సైదులు, అఖిల్ లను నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

# నాగార్జునసాగర్‌కు కొనసాగుతున్న వరద
## 26 గేట్లు ఎత్తివేత



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూలై 29** నాగార్జున సాగర్ గేట్లు ఎత్తివేత.. కృష్ణమ్మ పరుగులు..చూస్తే మైమరిచిపోవాల్సిందే!శ్రీశైలం నుంచి భారీగా వరద పోటెత్తడంతో నాగార్జునసాగర్ డ్యాం నిండుకుండలా మారింది. దీంతో అధికారులు డ్యామ్ గేట్లన్నీ ఎత్తారు.26 గేట్లు ఎత్తడంతో నీళ్ల జాలువారుతూ సాగర్ వద్ద అద్భుత జలదృశ్యం ఆవిష్కృతమైంది. శ్రీశైలం నుంచి భారీగా వరద వస్తుండడంతో నాగార్జునసాగర్ నిండుకుండలా మారింది.గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో కృష్ణమ్మ పరుగులు పెడుతోంది.. దీంతో దిగువనున్న ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి.. శ్రీశైలం,నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగు తుండటంతో..రెండు ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి.. ఈ నేపథ్యంలో మంగళవారం నాగార్జున సాగర్ ప్రాజెక్టు గేట్లను మంగళవారం ఎత్తారు. 18 ఏళ్ల తర్వాత నాగార్జున సాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తారు. నాగార్జునసాగర్ గేట్లను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సాగర్ ఎమ్మెల్యే వీర్‌రెడ్డి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసిన నేపథ్యంలో ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రజలెవరూ నదిలోకి వెళ్ళవద్దని హెచ్చరించారు. సాగర్ గేట్లు ఎత్తడంతో కృష్ణమ్మను చూసేందుకు పర్యాటకులు నాగార్జున సాగర్‌కు భారీగా క్యూ కడుతున్నారు.నాగార్జునసాగర్ సమాచారం పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 587.60 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 305.8626 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 28,623 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 6041 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 6402 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 300క్యూసెక్కుల నీటిని మొత్తం 2,47,213 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కృష్ణమ్మ పరుగులు పెడుతోంది.. దీంతో దిగువనున్న ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి.. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుండటంతో..రెండు ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి.. ఈ నేపథ్యంలో మంగళవారం నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ గేట్లను మంగళవారం ఎత్తారు. 18 ఏళ్ల తర్వాత జులై నెలలో నాగార్జున సాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలకు చేరడం లేదు

పెద్దవూర, జులై 29 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని పులిచెర్ల గ్రామపంచాయతీ. ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వ హించారు. గ్రామ శాఖ అధ్యక్షులు. లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో. మండల పార్టీ అధ్యక్షులు రవి నాయక్. మాజీ ఎంపీపీ మండల సలహాదారుడు సుందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే తప్ప. పేద వర్గాలకు అందట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో వచ్చే ఇండ్ల.జాబితాలో కనీసం గుడిసె ఉన్నవారికి ప్రాధాన్యత. ఇవ్వకుండా వారికి నచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇవ్వడం చాలా బాధ కలిగిస్తా ఉందన్నారు. గుడిసెలు ఉన్న ప్రతి పేదల జాబితా తీసుకొని మాజీ శాసనసభ్యులు నోముల భగవత్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అందజేస్తామని వారు తెలిపారు. మొదటి జాబితాలో పేదవాళ్లకు వచ్చే విధంగా ప్రభుత్వంపై పోరాటం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి. పొదిల .శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్. మెండే.సైదులు యాదవ్.పులిచెర్ల సర్పంచ్ ఎంపీటీసీ. సైదమ్మ నాగయ్య పుల్లారెడ్డి. మాజీ సర్పంచ్ వెంకటయ్య, ఉప సర్పంచ్ చిరంజీవి, బుడిగపాక సత్యనారాయణ. ఎల్లయ్య గౌడ్. మెడికల్ వెంకన్న.. పోతునూరు ఎంపిటిసి. తరి.వెంకటయ్య. మండల నాయకులు మద్దూరి శ్రీనివాస్ సోషల్ మీడియా నాయకులు కొండల్. తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరాలి



**నిడమనూరు ప్రభాతవార్త జులై 29** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణు లంతా సన్నద్ధం కావాలని కాషాయ జెండా రెపరెప లాడాలని స్థానిక సంస్థల మండల ఎన్నికల ఇంచార్జ్ ఎడ్ల రమేష్ అన్నారు. మంగళవారం నిడమనూరు మండలంలోని మండల కేంద్రంలో బిజెపి మండల సమావేశం లో ముఖ్య అతిథిగా హాజరై బిజెపి మండల అధ్యక్షురాలు పెండోటి శిరీష అధ్యక్షతన ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. సందర్భంగా బిజెపి ఇంచార్జ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని ఎంపిటిసి స్థానాలు బిజెపి గెలుపు లక్ష్యంగా అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం బిజెపి అని, కాంగ్రెస్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని ప్రజలను మోసం చేస్తుందని అందులో నుండి ముస్లింలను తొలగించినప్పుడే నిజమైన బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామ గ్రామాన ప్రతి గడపకు చేరవేయాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ఎన్నికల కన్వీనర్ ఉన్నం ఉషా కిరణ్, కంభంపాటి కోటేష్, మన్నేపల్లి కోటేశ్వరి, పసుపులేటి మహేష్, కొంపెల్లి సైదులు గౌడ్, నరేందర్, శంకర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# నాపైనే డిడి కేసు వేస్తారా..నేను చస్తా

**పెట్రోల్ పోసుకొని లైటర్ తో వెలిగించుకున్న వైనం..**

**తాగిన మైకంలో పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తూ అర్ధరాత్రి ఆ త్మహత్య యత్నం చేసిన వ్యక్తిపై కే సు నమోదు..**

**లైటర్ తో వెలిగించుకున్న వ్యక్తిని కాపాడేందుకు ప్రయత్నించిన హోంగార్డుకు గాయాలు**



**నల్లగొండ ప్రభాతవార్త జూలై 29:** బైక్ పై వస్తుంటే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నా పైన వేస్తారా.. నేను చస్తా అంటూ పెట్రోల్ పోసుకొని లైటర్ తో వెలిగించుకుని సోమవారం అర్ధరాత్రి హల్చల్ చేసిన వ్యక్తిపై నల్లగొండ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. నల్లగొండ వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ పట్టణానికి చెందిన రావెళ్ల నరసింహ అనే వ్యక్తి మద్యం సేవించి బైక్ పై వస్తుండగా దేవరకొండ రోడ్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న ఎస్ఐ సైదులు ఆపి డిడి కేసుకు సంబంధించిన టెస్ట్ చేయగా సదరు నర్సింహాకు 155/100 ఎంఎల్ ఆల్కహాల్ రీడింగ్ వచ్చి ్రదన్నారు. అది దృష్టిలో పెట్టుకొని, సదరు రావెళ్ల నర్సింహ పోలీసుల విధులను ఆటంకపరవాలన్న ఉద్దేశ్యముతో తన శరీరముపై ఎక్కడో పెట్రోల్ పోసుకొని రాత్రి సుమారు 11.30 గంటలకు నల్గొండ 1 టౌన్ పోలీసు స్టేషన్ మెయిన్ గేట్ లో నుండి లో పలికి వస్తుండగా అక్కడే పార్కింగ్ స్థలంలో ఉన్న హోంగార్డ్ ప్రవీణ్, ఎవరు నువ్వు ఏమైందని అడుగుతూ అతని దగ్గరికి వెళ్తుండగా, తన పైనే డ్రంకెన్ డ్రైవ్ కేసు వేస్తారా అంటూ ముందుగానే తన వెంట తెచ్చుకున్న లైటర్ తో తనకి తాను కాల్చుకునేందుకు ప్రయత్నించాడన్నారు. అది గమనించిన హోంగార్డు ప్రవీణ్ ఆపడానికి వెళ్ళగా కాల్చుకునే క్రమంలో ఒక్క సారిగా మంటలు చెలరేగడం తో వెంటనే విధులలో ఉన్న కానిస్టే బుల్ అంజత్ బెడ్ షీట్ కప్పి మంటలు ఆర్పి అక్కడ ఉన్న పోలీస్ సిబ్బంది వెంటనే అతని ప్రాణాలు కాపాడాలని చికిత్స గురించి ఆసుపత్రి కి తరలించారని తెలిపారు. ఈ క్రమంలో ప్రాణాలకి తెగించి అతనిని కాపాడటానికి ప్రయత్నించిన హోంగార్డ్ ప్రవీణ్ చేతులకి గాయాలయ్యాయి. ఈ విషయములో పోలీ స్ అధికారుల విధులని నిరోధిస్తూ, అర్ధరాత్రి తాగిన మైకంలో ఆత్మహత్య యత్నం చేసిన రావెళ్ల నర్సింహ పై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు నల్లగొండ వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

# ఉరేసుకుని నర్సు మృతి

నల్లగొండ, (ప్రభాతవార్త, జూలై 29



జిల్లా కేంద్రంలోని ఓ ఆసుపత్రిలో పని చేస్తున్న ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. టూ టౌన్ ఎస్ఐ ఎర్ర సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. కనగల్ మండలం దోరేపల్లి గ్రామానికి చెందిన దాసరి శ్రీలత (21) జిల్లా కేంద్రంలోని ఓ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తుంది. నర్సింగ్ చదువుతున్న శ్రీలత గతంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పని చేయగా గత కొద్ది నెలల నుంచి మరో ఆసుపత్రిలో నర్సు గా పనిచేస్తుంది. మంగళవారం మధ్యాహ్నం సమయంలో బోయవాడలోని అద్దె ఇంట్లో శ్రీలత ఉరేసుకుని విగత జీవిగా మారింది. అయితే శ్రీలత తానే ఆత్మహత్య చేసుకుందా లేక ఎవరైనా హత్య చేశారా అనే అనుమానాన్ని పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు శ్రీలత మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించి ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ కొనసాగిస్తున్నారు. స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్కు చేరుకున్న శ్రీలత కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. శ్రీలత మృతికి కారణమైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు బంధువులు కోరుతున్నారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై ఎర్ర సైదులు తెలిపారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యం

నడిగూడెం, జూలై 29, (ప్రభాతవార్త): నడిగూడెం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సీజనల్ వ్యాధులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రశేఖర్ రాజు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో నీరునిలువ ఉన్న ఏ ప్రాంతంలో అయినా దోమలు వృద్ధి చెంది వాటి ద్వారా వ్యాపించే వ్యాధులు సోకకుండా జాగ్రత్త పడాలన్నారు. ముఖ్యంగా ఎండాకాలం వాడిన కూలర్లలో నీరు తీసేయాలని, ఇంటి ఆవరణలోని పనికిరాని వస్తువులను పరిశీలించి నీరు నిలవకుండా తొలగింపజేయాలని, పరిసర ప్రాంతాల్లో కొబ్బరి చిప్పలు, కొబ్బరి బోండాలు, టైర్లు, పూల కుండీలలో నీరు నిలవకుండా చూసుకోవడం వలన దోమలు పుట్టకుండా కట్టకుండా చూసుకోవడం వలన దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, బోదకాలు, మెదడువాపు లాంటి వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. విద్యార్థులు వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉండాలని, ఆహారం తీసుకునే ముందు చేతులు పరిశుభ్రంగా కడుకోవాలని, గోర్లను ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలని, వేడిగా ఉన్న ఆహారాన్నే



తిన్నాలన్నారు. వ్యక్తిగ పరిశ్రుతతోనే ఆరోగ్యం గా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఎయన్ఎం సుజాత, ఆశాలు శ్రీలక్ష్మి, లక్ష్మి, సునిత, సైదమ్మ జిల్లా పరిషత్ పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శోభన్ బాబు, శ్రీదేవి, మీరాజుదిన్, మోలాన, కత్తి వెంకటేశ్వర్లు, వి ఎల్ ఎన్ చారి, అహల్యాదేవి, వెంకటేశ్వర్లు, పర్వతాలు విద్యార్థులు పాల్గొన్నారు.




## ఇంటర్ లో ప్రవేశానికి ఈనెల 31న స్పాట్ కౌన్సెలింగ్

నడిగూడెం, జూలై 29, (ప్రభాతవార్త): జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల కాలేజీల్లో ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో మిగిలి ఉన్న పరిమితమైన సీట్లకు ఈనెల 31న ఆయా కాలేజీల్లో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయ అధికారిణి సిహెచ్. పద్మ తెలిపారు. పదవ తరగతి మార్చి 2025 లో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 31న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. టీసి, బోనఫైడ్, కుల, ఆదాయ, ఆధార్, రేషన్ కార్డు, పదవ తరగతి మార్కుల మెమో, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, మూడు సెట్ల జిరాక్స్ ప్రతులతో జిల్లాలోని ఆయా గురుకుల కాలేజీల్లో నిర్వహించే స్పాట్ కౌన్సిలింగ్కు హాజరు కావాలన్నారు. నడిగూడెం, మునగాల, సూర్యాపేట, హుజూర్నగర్, మఠంపల్లి, తుంగతుర్తి, చివ్వెంలా, తుంగతుర్తి లలోని సాంఘిక సంక్షేమ గురుకుల కాలేజీల్లో స్పాట్ కౌన్సిలింగ్ జరుగుతుందన్నారు. ముందుగా పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్న అనంతరం మధ్యా హ్నం రెండున్నర గంటల నుంచి స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభ మవుతుందన్నారు. వివరాలకు ఆయా కాలేజీల ప్రధాన ఆచార్యులను సంప్రదించాలన్నారు. ఇమాంపేట గురుకుల కాలేజీలో ఎస్సి, బిసి కేటగిరీలో సీట్లు ఖాళీ లేనందున విద్యార్థులు గమనించాలని తెలిపారు.

## కిశోర సంఘాలు ఏర్పాటు చేయాలి



నడిగూడెం, జూలై 29, (ప్రభాతవార్త): స్థానికంగా మంగళవారం సమభవన సంఘాల సమావేశం జరిగింది. ఏపీడి సురేష్ ప్రతి మహిళ సమబావన సంఘంలో సభ్యులుగా ఉండాలన్నారు. 15 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు కిశోర బాలికలతో కిశోర సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. 60 సంవత్సరాలు పైబడిన వారితో వృద్ధుల సమ భావన సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. దివ్యాంగులతో దివ్యాంగుల సంఘాలు ఎన్నిక చేయాలన్నారు. రెండు నెలలకోసారి సమావేశాలు నిర్వహించి సమస్యలను చర్చించుకుని పరిష్కరించుకోవాలన్నారు శ్రీనిధి ద్వారా రుణాలు తీసుకున్న సభ్యులు మృతి చెందితే వారికి ఇన్సూరెన్స్ వర్తిస్తుందని అన్నారు. ప్రభుత్వ ము సంభావన సంఘాల అభివృద్ధికి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను తెలియజేశారు. మహిళల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం బెనర్జీ, ఏపిఎం రామలక్ష్మి, ఎంపీడీవో మల్సూర్, ఎంపీ ఓ విజయ్ కుమారి సీసీ సాంబయ్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు సరిత, కోశాధికారి లత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పటల్ లోనే ప్రసవాలు జరిగేలా చూడాలి : జిల్లా కలెక్టర్

చిలుకూరు జూలై 29 ప్రభాతవార్త



ప్రభుత్వ ఆస్పటల్ లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పటల్లోని ఓ.పి. రిజిస్టర్. ఏ ఎన్ సి రిజిస్టర్ పరిశీలించారు. సీజన్ వ్యాధుల పట్ల ముందస్తు పలు జాగ్రత్తలు వహించేలా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం పశువైద్యశాలను సందర్శించి వర్షాకాలంలో పశువులకు వాక్సిన్స్ వేయాలని సూచించారు. ముందుగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధ్రువ కుమార్. ఎంపీడీవో గిరిబాబు. డాక్టర్ సుశీల స్టాఫ్ నర్స్ రజిని పంచాయతీ కార్యదర్శి షరీఫ్ దిన్ ఆ పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకునేలా కృషి చేయాలి: కలెక్టర్



చిలుకూరు జూలై 29 ప్రభాతవార్త

విద్యార్థులు జీవితంలో లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించుటకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్. అంగన్వాడి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలల్లో చదువు బాగుందని గత సంవత్సరంలో పదోవ తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందించామని ఈ సంవత్సరం కూడా చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ఇస్తామని తెలిపారు. విద్యార్థులు సబ్జెక్ట్ పై విజ్ఞానాన్ని పెంచుకొని శిక్షణ ద్వారా స్కిల్స్ పెంచుకోవాలన్నారు కంప్యూటర్. ఉద్యోగాలపై ప్రాథమిక అవగాహన కోసం పాఠశాలకి కంప్యూటర్ మంజూరి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకొని పదిమందికి సహాయం చేయాలని ఆకాంక్షి ంచారు. పాఠశాలలో ఆగిపోయిన నాలుగు గదులకు నిధులు కేటాయించి పూర్తి చేయించాలని ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి కలెక్టర్ ను కోరగా హామీ ఇచ్చినట్టు తెలిపారు అదేవిధంగా ఎస్ ఎస్ ఎస్ లో ప్రథమ ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులు రవి. చైత్ర లను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధ్రువ కుమార్ ఎంపీడీవో గిరిబాబు ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి. సెక్రటరీ షరీఫ్ దిన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు

నడిగూడెం, జూలై 29, (ప్రభాతవార్త): 202526 విద్య సంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకునేందుకు తుది గడువు ఈనెల 31 అని నడిగూడెంకోఆర్డినేటర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని అభ్యాసకులను కోరారు. ఓపెన్ టెన్త్ అడ్మిషన్ కు రికార్డు షీట్, ట్రాన్స్ఫ ర్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రం, ఫోటో అందజేయాలన్నారు. ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ కు పదవ తరగతి పాస్ మెమో, ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఫోటో తీసుకువచ్చి అడ్మిషన్ పొందవచ్చు అన్నారు. వివరాలకు మొబైల్ నెంబర్. 955 35 43 180 కు సంప్రదించాలన్నారు.

## గురుకుల కళాశాలలో స్పాట్ కౌన్సెలింగ్

మునగాల జూలై 29 ప్రభాతవార్త

గురుకుల కళాశాల నెమలిపురిలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల గురుకుల ప్రస్తుతం ద్వారకుంటలో నెమలిపురిలో నిర్వహించే కళాశాలలో ఈ నెల 31న స్పాట్ కౌన్సిలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యను అభ్యసించే విద్యార్థులు ఎంపీసీ బైపీసీ లో సీట్లు పొందేందుకు పరిమితిగా సీట్లతో అవకాశం లభిస్తుంది అన్నారు. మెరిట్ ఆధారంగా ఒక్కరోజు స్పాట్ అడ్మిషన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ స్పాట్ అడ్మిషన్ల కోసం విద్యార్థుల యొక్క కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు విద్యార్థతతో కూడిన సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు

## స్పాట్ కౌన్సిలింగ్

నడిగూడెం, జూలై 29, (ప్రభాతవార్త): నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో మిగిలి ఉన్న పరిమితమైన సీట్లకు ఈనెల 31న కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సిహెచ్. వాణి తెలిపారు. పదవ తరగతి మార్చి 2025 లో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 31న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. టీసి, బోనఫైడ్, కుల, ఆదాయ, ఆధార్, రేషన్ కార్డు, పదవ తరగతి మార్కుల మెమో, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, మూడు సెట్ల జిరాక్స్ ప్రతులను సమర్పించాలన్నారు. ముందుగా పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్న అనంతరం మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. వివరాలకు కళాశాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు దొడ్డ పద్మ మృతి

చిలుకూరు జూలై 29 ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు హుజూర్నగర్ మాజీ శాసనసభ్యులు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు అమర జీవి కామ్రేడ్ దొడ్డ నర్సయ్య సతీమణి దొడ్డ పద్మ హైదరాబాదులోని ప్రైవేట్ హాస్పిటల్లో అనారోగ్యంతో పొందుతూ అకాలంగా మంగళవారం మృతి చెందారు. ఆమె మృతి పట్ల చిలుకూరు గ్రామ. మండల. జిల్లా కమ్యూనిస్టు పార్టీ పక్షాన విప్లవ జోహార్లు అర్పించారు. నేడు చిలుకూరులో అంత్యక్రియలు జరగనున్నాయి. ఈ అంత్యక్రియలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు. జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి. రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకత్వం పాల్గొంటారని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు

## ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

మునగాల జూలై 29 ప్రభాతవార్త

స్థానిక తెలంగాణ ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ బూర సైదయ్య గౌడ్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ లో 6 నుంచి 10 తరగతులకు 49 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరం 44 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఖాళీగా ఉన్న ఈ సీట్లు భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్లకు అవకాశం ఈనెల 31న కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పారిశుధ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

అనంతగిరి జూలై 29 ప్రభాత వార్త:

గ్రామాల్లోని కార్యదర్శులు, వైద్య సిబ్బంది పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అనంతగిరి వైద్యాధికారిణి పుష్పలత అన్నారు. మంగళవారం మండల ఆరోగ్య కేంద్రంలో పారిశుధ్యపై అవగాహన కొరకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ప్రజలకు సమావేశాలు ఏర్పాటు చేసి పారిశుధ్యంపై అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్యం మెరుగుపడినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ఆ దిశగా ప్రతి ఇంటింటికీ వెళ్లి పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి పారిశుధ్యం మెరుగుకు కృషి చేయాలన్నారు. ఎంపిడిఓ ఇసాక్ హుస్సేన్ మాట్లాడుతూ శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డ్రైనేజీలు, రోడ్లు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్కూళ్లల్లో వంట గదులు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలనిఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాండు రంగన్న, హెచ్ ఓ ఉపేందర్, యాతాకుల మధు, వివిధ గ్రామాల కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి రక్షణ కల్పించేందుకే ఓఆర్ఎస్

**ఓఆర్ఎస్ డీహైడ్రేషన్ నుండి కాపాడుతుంది**

**.ఎయిమ్స్ డీన్ అకమడిక్స్‌డా.నితిన్ అశోక్ జాన్**





*బీబీనగర్, జూలై 29 (ప్రభాతవార్త):* ఆరోగ్యానికి రక్షణ కల్పించేందుకే ఓఆర్ఎస్ పనిచేస్తుందని, డీహైడ్రేషన్ నుండి తక్షణం ఉపశమనం కల్పిస్తుందని ఎయిమ్స్ డీన్ అకమడిక్స్ డా.నితిన్ అశోక్ జాన్ అన్నారు. మండల పరిధిలోని బీబీనగర్ ఎయిమ్స్‌లో పీడియాట్రిక్ విభాగం ఆధ్వర్యంలో జూలై 25 నుండి 29 వరకు ప్రపంచ ఓఆర్ఎస్ ఓఆర్ఎస్ వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంలో నీటి శాతం పెంచడానికి ఓఆర్ఎస్ ఉపయోగపడుతుందన్నారు. ఓఆర్ఎస్ తాగితే డీహైడ్రేషన్ తగ్గుతుందని ఓఆర్ఎస్ ప్రాముఖ్యతపై రోగులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ అభిషేక్ అరోరా, డాక్టర్లు సంగీత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ యోగా టీచర్ అవార్డు అందుకున్న బొడ్డుపల్లి సైదులు

*రామన్నపేట, జూలై 29 (ప్రభాతవార్త)*




తెలంగాణ యోగా టీచర్ కోఆర్డినేషన్ కమిటీ నుండి బెస్ట్ యోగా టీచర్ అవార్డును మండలానికి చెందిన మరి సంఘం కన్వీనర్ బొడ్డుపల్లి సైదులు అందుకున్నారు. మంగళవారం భువనగిరిలో జరిగిన తెలంగాణ యోగా టీచర్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఈ మేరకు ఎంపిక చేసినట్లు జిల్లా శాలివాహన కుమ్మరి సంఘం కన్వీనర్ ధర్దేపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాలివాహన కులానికి ఆణిముత్యం సైదులు అని, ఇంకా మరెన్నో అవార్డులు అందుకోవాలని తెలిపారు. అనంతరం అవార్డు గ్రహీత సైదులు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం కోకన్వీనర్ ఒరుగంటి గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుమ్మడిపల్లి భాస్కర్, తాడూరు ఆంజనేయులు, బలరాం , తాడూరి సత్యనారాయణ, చిట్టిమల్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

*ఆత్మకూరు(ఎం), జూలై 29 (ప్రభాతవార్త):* ప్రభుత్వ ఉద్యోగులకు శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి నేరుగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని (టిపియుఎస్) తపస్ రాష్ట్ర క్రీడా కో కన్వీనర్ కొత్తకొండ శ్రీధర్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం నిర్వహించిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు జరుగుతున్న నష్టాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఇటీవల అధికారంలోకి వచ్చిన రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారన్నారు. అదేవిధంగా తెలంగాణలో కూడా ప్రజా ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు, ఎస్ఎస్ఏ ఉద్యోగులకు సమ్మెకాలపు వేతనాలను వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలతో పాటు పెండింగ్ బిల్లులను కూడా చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మండలంలోని ఉపాధ్యాయులు స్పందించి తపస్ సంఘ సభ్యత్వం తీసుకొని సంఘంలో సభ్యులుగా చేరాలన్నారు ఈ కార్యక్రమంలో తపస్ ఆత్మకూర్ మండల శాఖ అధ్యక్షులు మద్దెల లింగస్వామి, సంఘం బాధ్యులు రవీందర్ రెడ్డి, శ్రీనివాసులు, వెంకటేశం, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియార్టీ ప్రాతిపదికన వేతనాలు అందించాలి

*. త్రిపురారం.(ప్రభాతవార్త):*



ప్రజలకు శుద్ధమైన జలాలు అందించేందుకు నిర్వహిస్తున్న మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు సీనియార్టీ ప్రాతిపదికన వేతనాలు చెల్లించాలని జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు అంబటి సోమయ్య అన్నారు. మిషన్ భగీరథ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు మంగళవారం గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీరు నాగేశ్వరరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ వంశీకృష్ణ ను కలిసి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు దయాకర్ గౌడ్ తో కలిసి మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంలో వివిధ విభాగాలు పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం ప్రకారం జీతాలు పెంచాలని, వారికి గత 8 నెలలుగా వేతనాలుచెల్లించడం లేదని, దీంతో వారు తీవ్ర ఆందోళనకు గురై కుటుంబ భారం మోయలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వివిధ విభాగాల్లో పని చేస్తూ రిటైర్ అయిన ఉద్యోగులకు 10 లక్షలు గ్రాట్యూటీ ఇవ్వాలన్నారు. దీనిపై వెంటనే స్పందించిన అధికారులు సంబంధిత గుత్తేదారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## సంగీతంలో ప్రతిభావంతురాలు శ్రీష

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 29 (ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ ప్రాంతానికి చెంది ఆస్ట్రేలియాలో ఉంటూ భారతీయ సంగీతం, భక్తి గీతాలు, పియానో వాయించడం, సినిమా పాటలతో ఆస్ట్రేలియా, ఇం డియాలో పలు ప్రాంతాలలో ఎన్నో ప్రదర్శనలిచ్చి మెప్పుపొంది రికార్డ్ సాధించిన ఊరె శ్రీషకు మంగళవారం పట్టణానికి చెందిన వాసవి క్లబ్,వాసవి వని తా క్లబ్ ఆధ్వర్యంలో ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా వాసవి, వాసవి వనితాక్లబ్ నిర్వాహకులు మాట్లాడుతూ హుజూర్‌నగర్ ప్రాంతానికి చెంది న ఊరె వెంకయ్య కుమారుడు ఊరె శ్రీనివాస్ స్వాతిల కూతురు శ్రీష చిన్ననాటి నుంచే సంగీతంలో చక్కని ప్రతిభ ప్రదర్శించి దేశ విదేశాలలో ఆమె ఎ న్నో బహుమతులు పొందిందని అన్నారు. ఆమె భవిష్యత్‌లో మరింత అభ్యున్నతి సాధించి హుజూర్‌నగర్ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఈసందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు కరాలపాటి పాపారావు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,వాసవి వనితాక్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి రూప్సీరాణి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తిపిరిశెట్టి ప్రవల్లిక హరీష్, నాయకులు త్రిపురమల్ల అంజయ్య,ఒరుగంటి నానాగేశ్వరరావు,చేపూరు జనార్ధన్,బూరుగు శ్రీను,అత్తలూరి నర్సింహారావు,ఉప్పల సతీష్,పెండ్యాల నాని,కామిశెట్టి స్వామి,స్వామి గోపి,గుడిపాటి ప్రవీణ్, నాగలక్ష్మి,కళావతి,తమ్మన సుజాత,గెల్లి వరలక్ష్మి,చల్లా నిత్యశ్రీ,చిల్లంచర్ల గీత ఆనంద్,ప్రవంతి,పావని,కరాలపాటి ఈశ్వరమ్మ,ఆరేటి వెంకటలక్ష్మి తదితరు లు పాల్గొన్నారు.



# భువనగిరి వార్త



## పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించడం అభినందనీయం



*రామన్నపేట, జూలై 29 (ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి అన్నారు. మండలంలోని మునిపంపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మంగళవారం సేవా భారతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మన్నే పద్మా రెడ్డి విద్యార్థులకు వంట సౌకర్యార్థం బర్నర్ ఐరన్ గ్యాస్ స్టవ్ ను అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు స్వామి మాట్లాడారు. దాతలు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములవుతూ వంట చేయడంలో ఎదురు అవుతున్న ఇబ్బందులను వారికి వివరించి కోరగానే గ్యాస్ స్టవ్ ను అందించడం సంతోషదాయకమని తెలిపారు. అనంతరం దాత మనె పద్మారెడ్డిని పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు అది సర్పంచ్ కట్ట యాదయ్య, మిర్యాల శ్యామ్ సుందర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## స్పాట్ అడ్మిషన్ల కౌన్సిలింగ్

*అడ్డగూడూరు, జూలై 30 (ప్రభాతవార్త):* మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో 2025 26 విద్యా సంవత్సరానికి ఎంపీసీ, బైపీసీ మొదటి సంవత్సరంలో ఖాళీ సీట్ల భర్తీకి 31 నేడే స్పాట్ అడ్మిషన్ల కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు మంగళవారం ప్రిన్సిపాల్ బి.విజిన తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక జత జిరాక్స్ పత్రాలతో హాజరుకావాలని సూచించారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. అదే రోజు విద్యార్థుల మెరిట్ ఆధారంగా పరిమితి గల ఖాళీ సీట్లకు ఎంపికైన విద్యార్థులు జాబితా ప్రదర్శిస్తామని ఆమె తెలిపారు

## విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు




*మోత్కూర్ జూలై 29 (ప్రభాతవార్త*

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెంటాన్స్ పాఠశాల ఆవరణలో పసల విజయ జన్మదినం పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సెంటాన్స్ పాఠశాల ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్ష నిర్వహించి మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సెంటాన్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పసల విజయ మరి య న్న విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## మహిళ ఆత్మహత్యాయత్నం

చింతపల్లి,29జూలై,ప్రభాతవార్త:



కుటుంబ కలహాల కారణంగా ఒక మహిళల నీటి ట్యాంకు ఎక్కి తనకు న్యాయం చేయాలని ఆత్మహత్య యత్నానికి పాల్ప డిన ఘటన మంగళవారం వింజమూరు గ్రామంలో చోటు చేసుకుంది. బాధితు రాలు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆరెకంటి లక్ష్మిదేవికి వారి కుటుంబ సభ్యులకు మద్య గత కొంతకాలంగా భూ వివాదాలతోపాటు,ఆస్తి విషయంలో తనకు అన్యాయం జరుగుతోందని,పలుమార్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తన భర్త మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తనకు ఆస్థివిషయంలో న్యాయం చేయడంలేదని ఆరోపించారు. మంగళవారం ఉదయం గ్రామంలోని మిషన్ భగీరథ నీటి ట్యాంకు ఎక్కి తనకు న్యాయంచేయాలని ఆత్మహత్మకు ప్రయత్నించగా,స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.వెంటనే పోలీసులు అట్టి స్థలానికి చేరుకుని ఆమెకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో పోలీస్‌ల సహకారంతో ట్యాంకునుండి కిందకు దిగింది.

## సాగర్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ భూములను రక్షించాలి

చింతపల్లి,29జూలై,ప్రభాతవార్త:



సాగర్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ భూములను రక్షించాలని,తప్పుడు పత్రాలతో అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేసుకున్న వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని బహుజన సైన్యం రాష్ట్రఅధ్యక్షుడు,హైకోర్టు అడ్వకేట్ పోలె విష్ణు అన్నారు. మంగళవారం మాట్లాడుతూ మండల చాలా వెనుకబడిన ప్రాంతమని,ఈ మండలంలో విద్య,వైద్యం ఉపాధి తదితర వసతులలో చాలా వెనుకబడి ఉందని,ఈ కారణంతో మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి కొంతమంది మౌలిక వసతులు కల్పించి,ఈ ఊరిలో విద్య,వైద్యం ఉద్యోగాలు కల్పిస్తామని సాగర్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఏర్పాటు చేసి,సొసైటీద్వారా గ్రామానికి చెందిన ఎస్సీ,ఎస్టీ,బిసిలకు చెందిన వింజమూరు గ్రామ శివారు సర్వే నెంబర్752,751,761,762,763లో విస్తీర్ణం 29ఎకరాల 32 గుంటల భూమిని అతితక్కువ ధరకు సేకరించి,సొసైటీద్వారా బిల్డింగ్ కట్టించి 2,3 సంవత్సరాలు కార్యక్రమాలు చేసి ఆ సొసైటీని మూలన పడేశారని తెలిపారు.1991లో ఏర్పాటు చేసిన సొసైటీ బాడి,సభ్యులు కొంతమంది చనిపోయారని,మొదట సాగర్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ద్వారా భూమిని సేకరించి అట్టి భూమిని సొసైటి పేరుమీద చేయించారని,పాస్‌బుక్కులుసైతం సొసైటీ పేరున ఇచ్చారని వివరించారు.కాగా ప్రస్తుతం కొంతమంది సొసైటీ భూమిని మహ్మద్ పర్వేజ్ పేరుమీద చేయించినట్లు ఆయన తెలిపారు.ఇట్టి సొసైటీ భూమి వ్యక్తుల పేరుమీదకు మార్చడానికి వీలులేదని,ఆ సొసైటీలో ఉన్నవారు చనిపోగా,వారి వారసులనుండి ఎలాంటి తీర్మానం లేకుండా వ్యక్తి పేరుమీద పాస్ పుస్తకం ఇచ్చారని తెలిపారు.తండ్రి పేరువద్ద సాగర్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అని ఉందని,డా.సజ్జాద్ సహొసైఊటీ పేరుమీద ఉన్న సర్వేనెంబర్ 751లో 2 ఎకరాల 10గుంటల భూమిని వింజమూరు గ్రామానికి చెందిన యాచా రపు యాదయ్య విక్రయించినట్లు,ఈ రెండుఎకరాలు యాదయ్య 2కోట్లకు దళారులకు అమ్మాడని తెలిపారు.మిగతా 27 ఎకరాల 22 గుంటల భూమిని 63లక్షలకు ఎకరం చొప్పున మహ్మద్ పర్వేజ్ అమ్మారని,ఆ విదంగా మోసపూరితంగా సొసైటీ భూములు కాజేసి కోట్లు సంపాదిస్తూ గ్రామానికి ఎలాంటి సహాయం చేయడంలేదని,సదరు వ్యక్తులపై చర్యలు తీసుకొని దళితులకు పట్టాలు ఇచ్చి న్యాయం చేయాలని తహసీల్దార్‌కు బాధితులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.సివిల్ తగాదాలలో ఎస్ఐ బాధితులను బెదిరిస్తున్నారని ఇది సరైందికాదని బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు, హైకోర్టు అడ్వకేట్ పోలె విష్ణు అన్నారు. వెంటనే సదరు వ్యక్తులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దండేటికార్ మోహన్,ఆరెకంటి యాదయ్య,ఆరేకంటి మురళి,లక్ష్మి,తదితరులు ఉన్నారు.

## పాఠశాలల అభివృద్ధి నిధుల వినియోగంపై ఆడిట్



చింతపల్లి,29జూలై,ప్రభాతవార్త:

చింతపల్లి మండల వనరుల కేంద్రంలో మంగళవారం మండలంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత ,ఉన్నత,కెజిబివి,మోడల్ స్కూల్స్ కు సంబంధించిన అన్నిరకాల గ్రాంట్ల వివరాలను పూర్తి స్థాయిలో పాఠశాల నిధుల వినియోగంపై ఆడిట్ నిర్వహించినట్లు మండల విద్యాధికారి నీరుడు అంజయ్య తెలిపారు.2024-25 సంవత్సరానికిగాను పాఠశాలల అభివృద్ధికై విడుదలైన నిధుల వినియోగంపైన ఆడిట్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.ఆడిట్ అధికారులు స్నేహిత్,వెంకటేష్‌ల ఆధ్వర్యంలో ప్రభుత్వంనుంచి వచ్చిటువంటి నిధులు పకడ్బందీగా పాఠశాల అభివృద్ధికి వినియోగించారో లేదో ఆడిట్ చేయడం జరిగిందని ఎంఈవో తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రామావత్ లక్ష్మి,విటి నగర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కృష్ణమ్మ,కెజిబివి ఎస్ఓ వాసవి,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అస్మా,మండలాల్లోని ప్రాథమిక,ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల ప్రధానోపాద్యాయులు,ఆర్పి సైదులు,సిసివో షఫీ,యంఐఎస్ నరేష్,తదితరులు హాజరయ్యారు.

## బిఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ నాయకులు చేరలేదు



కొండమల్లేపల్లి,29జూలై,ప్రభాతవార్త:

కాంగ్రెస్‌పార్టీనుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరికలంటూ వివిద పత్రికల్లో వచ్చిన వార్తలను ఖండిస్తున్నట్లు కొండమల్లేపల్లి కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి తెలిపారు.మండల కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.దిక్కుతోచనిపరిస్థితితో బిఆర్ఎస్‌పార్టీ పాత నాయకులు, కార్యకర్తలే మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో ఆ పార్టీలో చేర్చుకుని,కాంగ్రెస్ పార్టీనుంచి చేరారని అనడం వాళ్ల అవివేకానికి నిదర్శనమన్నారు.ఎన్నికల తరువాత బిఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉండి మళ్లీ ఆ పార్టీలో చేరినవారితో మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.నలుగురు కొత్తవారు చేరితే 200మంది చేరినట్లు చెప్పుకునే దౌర్భాగ్య స్థితిలో బిఆర్ఎస్ ఉందని,కాంగ్రెస్ పార్టీ కానివారిని కాంగ్రెస్‌పార్టీకి అంటగట్టడం నిత్య బుద్ధికి తార్కారణమన్నారు.ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో దిక్కుతోచక ఆ పార్టీ కార్యకర్తలే చేరినట్టు బూటకపు ప్రకటనలు చేస్తున్నారన్నారు.10ఏళ్ల పాలనలో కొండమల్లేపల్లి మండల ప్రజలకు తీరని అన్యాయం చేసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని,18 నెలల కాంగ్రెస్ పాలనలో మహిళలకు ఉచితబస్సు,రైతు రుణమాఫీ,రేషన్‌కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలలో కాంగ్రెస్‌పార్టీ క్లీన్ స్వీప్ చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లక్కిదాస్ నాయక్,మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్,మాజీ ఎంపిటిసి రాణి రాజు నాయక్,సైదానాయక్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంగ్యానాయక్,మంజుల రవి,యేకుల సురేష్,ఇస్లావత్ సురేష్,కిషన్,విఠల్,నాగేష్,చందర్,సైదులు,శ్రీధర్,కిషన్, రాంబాబు,అంజయ్య,సర్దార్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త

## ఎస్ఐని సన్మానించిన గౌడసంఘం నాయకులు



చండూరు,29జూలై,ప్రభాతవార్త:

చండూరు గౌడసంఘం అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా బోడ లవకుమార్ మంగళవారం స్థానిక ఎస్ఐ ఎన్.వెంకన్నను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్,గౌడసంఘం ఉపాధ్యక్షుడు బోడ శ్రీను,తండు వెంకన్న,కోశాధికారి బొల్లేపల్లి రాజు,గీత కార్మిక సంఘం అధ్యక్షుడు నకిరేకంటి భిక్షమయ్య,మండల అధ్యక్షుడు తాందారి యాదయ్య, యూత్ అధ్యక్షుడు మొగుదాల ప్రవీణ్,కర్నాటి గణేష్, పాల్గొన్నారు.

## ఘనంగా నాగులపంచమి వేడుకలు



చండూరు,29జూలై,ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలోగల శ్రీవల్లి సమేత సంతాన సుబ్రహ్మణేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం నాగుపంచమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారికి,నాగ దేవతలకు పూలు,పండ్లు,కొబ్బరికాయలు,పంచామృత అభిషేకాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూజారి చెరిపల్లి శ్రీను మాట్లాడుతూ సబ్రమణ్యస్వామికి అభిషేకాలు,ముడుపులు కడతారని,సంతానంలేనివారికి సంతానం కలుగుతుందని,వ్యాపారాలు సమృద్ధిగా జరుగుతాయని ,భక్తులు నమ్మకంతో ప్రతి మంగళవారం గుడికి అధిక సంఖ్యలో వస్తారని తెలిపారు.

## రెండు ఇసుక ట్రాక్టర్‌లు పట్టివేత



చింతపల్లి,29జూలై,ప్రభాతవార్త:

అక్రమంగా అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లను మంగళవారం పట్టుకొని కేసునమోదు చేసినట్లు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.వివరాల ప్రకారం మండల పరిధిలోని సాయిరెడ్డిగూడెం గ్రామపరిధిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు చేపడుతున్నారనే సమాచారంతో గ్రామశివారులో నిఘా పెట్టగా,అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న 2 ట్రాక్టర్‌లను స్వాధీనం చేసుకుని డ్రైవర్లపై,ట్రాక్టర్ ఓనర్‌లపై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకోసమే బిసిలతో చర్చలు

చింతపల్లి,29జూలై,ప్రభాతవార్త:

42శాతం రిజర్వేషన్ కోటా విషయంలో కాంగ్రెస్ పార్టీ బిసిలను నమ్మించి గొంతు కోస్తుందని బిఎస్పీ పార్టీ చింతపల్లి మండల అధ్యక్షుడు ముదిగొండ మొగులయ్య అన్నారు. మంగళవార స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతంవ రిజర్వేషన్ కోటా విషయంలో చట్టబద్ధత కల్పించకుండా కేవలం ఆర్డినెన్స ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం బిసిలను మోసం చేయడమే అవుతుందన్నారు.ఆర్డినెన్స్ ద్వారా సమస్య పరిష్కారం అయితే అసెంబ్లీ తీర్మానం ఎందుకు చేశారని ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలముందు ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బిసిలకు విద్యా ఉద్యోగాలతోపాటు అసెంబ్లీ,పార్లమెంట్‌లో 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి బిసిలపట్ల చిత్తశుద్ధి ఉంటే బిసి రిజర్వేషన్‌లను షెడ్యూల్ 9లో చేర్చేలాగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు.అలాగే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు 42శాతం రిజర్వేషన్ షెడ్యూల్ 9లో చేర్చలేమన్న మాటలను తీవ్రంగా వ్యతిరేకించారు.బిసి రిజర్వేషన్లు అమలు చేయలేనప్పుడు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఎలా అమలు చేశారని ప్రశ్నించారు.10శాతం లేని అగ్రవర్ణాలకు 10శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పుడు 50శాతానికి పైగా ఉన్న బిసిలకు 42శాతం ఎందుకు ఇవ్వరని నిలదీశారు. కాంగ్రెస్,బిజెపిపార్టీలు ఎస్సీ,ఎస్టీ,బిసిలను ఓట్లకోసం వాడుకోవడంతప్ప వాళ్లకు ఎలాంటి మేలు చేయలేదని ఆరోపించారు.బలహీలవర్గాలైన ఎస్సీ,ఎస్టీ,బిసిలు అభివృద్ధి చెందాలంటే కేవలం బిఎస్పీతోనే సాధ్యమని,గత శాసనసభ ఎన్నికల్లో తెలంగాణలో బిసిలకు 70శాతం ఇచ్చిన ఏకైక పార్టీ బిఎస్‌పి మాత్రమేనని గుర్తు చేశారు.ఇప్పటికైనా బహుజన వర్గాలు మేల్కొని వాళ్ల అభివృద్ధి కోసం సంఘటిమై రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ నియోజకవర్గ నాయకులు గాలి ప్రకాష్,చింతపల్లి మండల నాయకులు రామావత్ రమేష్‌నాయక్,నితిన్,తదితరులు పాల్గొన్నారు.

# పేదల కుటుంబాల్లో 'రేషన్' వెలుగులు





### కొత్తగా కార్డుల జారీతో చిరకాల నిరీక్షణకు ముగింపు

**చిట్యాల రూరల్, జూలై , ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జారీ ప్రక్రియ స్తబ్దంగా నిలిచి, రేషన్ కార్డుల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూసిన అర్హులకే ఇప్పుడు కొత్త ఆశలు చిగురించాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, కొత్త కార్డుల జారీకి, పేర్ల నమోదు, మార్పులుచేర్పులకు అవకాశం కల్పించడంతో చిట్యాల మండలంలో గత మూడు నెలలుగా రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఊపందుకుంది.

### దరఖాస్తుల వెల్లువ..

ప్రజా పాలన కార్యక్రమాల్లో, అలాగే మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసిన వారికి కొత్త కార్డులు మంజూరు అవుతున్నాయి. కుటుంబా ల్లో నూతనంగా జన్మించిన వారిని అదనపు సభ్యులుగా చేర్చడం జరుగుతోంది. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత, తహసీల్దార్ ఆమోదంతో జిల్లా పౌరసరఫరాల శాఖకు సమా చారం పంపిస్తున్నారు. అనంతరం డిఎస్ఓ కార్యాలయం నుంచి కార్డులు ఆమోదితమవుతాయి. కొన్ని నెలలుగా ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడంతో పాటు ఆరోగ్యశ్రీకి ఇతర ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డులను ప్రామాణికం చేయడంతో కార్డుల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకుంటున్నారు.

### చౌక ధరల దుకాణాల వద్ద బారులు

ప్రభుత్వం రూపాయికే కిలో సన్నబియ్యం అందించడంతో చౌక ధరల దుకాణాల వద్ద లబ్ధిదారులు బారులు తీరుతున్నారు. మార్కెట్లో కిలో బియ్యం రూ.40కి పైగా ఉండటంతో కార్డుదారులు ప్రభుత్వ సబ్సిడీపై ఆసక్తి చూపుతున్నారు. గతంలో దొడ్డు బియ్యం పంపిణీ సమయంలో లబ్ధిదారులు విక్రయించేవారు. దీంతో బియ్యం అక్రమ దందా సాగింది. ఇప్పుడు సన్నబియ్యం పంపిణీ కారణంగా ఆ దందాకు అడ్డుకట్ట పడింది. నూతనంగా రేషన్ కార్డులు జారీ చేస్తుండటంతో నిరుపేదలు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### చాలా సంతోషంగా ఉంది!!

**కలిశెట్టి పద్మ, లబ్ధిదారురాలు గుండ్రాంపల్లి**



ఏళ్లుగా రేషన్ కార్డు కోసం పడిగాపులు కాశం. కూలి పనులు చేసి కుటుంబాన్ని పోషించు కుంటున్నాను. బయట బియ్యం కొనుక్కోవడానికి అనేక ఇబ్బందులు పడ్డాం. కార్డు కోసం అనేకసార్లు దరఖాస్తు చేసినా రాలేదు. దీంతో ప్రభుత్వ పథకాలకు దూరమయ్యాం. ఈసారి ప్రజా పాలనలో కార్డు కోసం దరఖాస్తు చేసుకోగా వెంటనే ప్రభుత్వం మాకు మంజూరు చేసింది. చాలా సంతోషంగా ఉంది. ఇది మాకు ఎన్నో అవసరాలకు పనికొస్తుంది. ఇక ప్రతి నెల సన్నబియ్యంతో వండుకొని కడుపునిండా తింటాం.

### దరఖాస్తులు నిరంతర ప్రక్రియ!!

**జి. కృష్ణ, తహసీల్దార్, చిట్యా మీసేవ,**

ప్రజాపాలనలో దరఖాస్తు దారుల్లో అర్హులను గుర్తించి కొత్త కార్డుల మంజూరుతో పాటు నూతన లబ్దిదారులను చేర్చాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం. మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 16,347 రేషన్ కార్డులు ఉండగా, కొత్తగా 1620 కార్డులు జారీ చేశాం. అర్హులు కొత్త కార్డుల కోసం, చేర్పుల కోసం దరఖాస్తు పెట్టుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ.




## 31న స్పాట్ అడ్మిషన్

*ప్రభాతవార్త నకిరేకల్ జూలై 29*

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు నకిరేకల్ ఎస్ఎల్ బి సి నందు 2025 26 విద్యా సంవత్సరానికి సిఇసి మొదటి సంవత్సరానికి పరిమిత కాళీ సీట్లు భర్తీకై జులై 31 స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జే, శోభారాణి తెలిపారు, విద్యార్థుల సర్టిఫికెట్లు పరిశీలన పూర్తి అయ్యాక అదే రోజు సాయంత్రం ఎంపికైన విద్యార్థుల జాబితా ప్రదర్శిస్తామని తెలిపారు, విద్యార్థులతో సర్టిఫికెట్లతో ఉదయం9 గంటల నుండి రెండు గంటల వరకు సర్టిఫిగరు పరిశీలిస్తారు, కావున కళాశాలకు హాజరుకావాలని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.

## గ్రీన్ గ్రో పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

*చిట్యాల, జులై 29, ప్రభాతవార్త*



స్థానిక గ్రీన్ గ్రో పాఠశాలలో తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు పోతరాజులు , దుర్గామాత, ఎల్లమ్మ రూపంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా దుస్తులు ధరించి బోనాలు ఎత్తి అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో మాత్రమే జరుపుకునే బోనాల పండుగ ప్రకృతిని దేవతలుగా మలుచుకొని పూజిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోలా గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా నాగ పంచమి

*చిట్యాల, జులై 29, ప్రభాతవార్త*



శ్రావణమాసంలో వచ్చే పంచమి రోజున నాగపంచమి జరుపుకుంటారు. ఈ సందర్భంగా చిట్యాల పట్టణంలోని పాత శివునిగూడెం రోడ్డులో గల రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై నాగదేవతకు పూజలు నిర్వహించారు.

## ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్



ప్రభాతవార్త నకిరేకల్ జూలై 29 నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని ఈరోజు బిఎస్ఎన్ఎల్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఎంప్లాయ్ అయిన వంటేపాక రవి కుమార్ ప్రధమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,వంటేపాక అంబేద్కర్, వంటేపాక నక్షత్, యాతకుల నరసింహ, పందిరి సతీష్, నల్గొండ మహేశ్,దైద సురేష్, వంటేపాక యాదగిరి,మట్టి గిరి యాతకుల అంజి అన్నమయ్య, ధర్మయ్య యాదయ్య, రవి లక్ష్మణ్ తదితరులు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నార

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన బద్దం సుధీర్

*జూలై 29 ప్రభాతవార్త తిప్పర్తి*



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా బిల్లులు వచ్చే విధంగా అధికారులు పనిచేస్తున్నారని ఇప్పటికే నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు బిల్లులు మొదటి విడత వచ్చాయని తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్ అన్నారు. మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలోని నూకల వారి గూడెం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను హౌసింగ్ ఏఈ తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా బద్దం సుధీర్ మాట్లాడుతూ తిప్పర్తి మండల కేంద్రంలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు ఇల్లు లేని ప్రతి ఒకరికి ఇవ్వడం జరుగుతుందని అన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి సాయసాకారాలతో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరిగిందని తిప్పర్తి మండల అభివృద్ధి చేయంగా పనిచేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కుక్కల రమేష్ రెడ్డి. గుండు శ్రీను. వంగూరి గిరి. రాగి బాలు. మహమ్మద్ గౌస్. తుమ్మల నాగరాజ్. నూకల సైదులు. గుండె బోయిన సైదులు. గుండెబోయిన శ్రీను. గుండెబోయిన అశోక్. సోమన బోయిన నాగరాజు. అనిల్ రావుల సందీప్ పిట్టల మధు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా అమ్మవార్ల ఊరేగింపు

*నార్కట్పల్లి ప్రభాతవార్త జూలై 29*





నార్కెట్పల్లి మండల కేంద్రంలోని స్ఫూర్తి కాలేజీ పక్కన గురుజ అశోక్ స్వామి నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి రేణుక ఎల్లమ్మ, కాళీమాత విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ కొబ్బరికాయ కొట్టి ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఊరేగింపు సందర్భంగా భక్తులు తమ ఇంటి ముందుకు వచ్చిన దేవత విగ్రహాలకు నీళ్లు ఆరబోసి, కొబ్బరికాయ కొట్టి, నివాళులు అర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. అమ్మవారి గుడి ప్రాంగణం నుంచి నార్కట్పల్లిలోని బొడ్రాయి వరకు ఊరేగింపు నిర్వహించి బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమం లో దాండియా కళాకారుల ప్రదర్శన, చిడతల భజన కారుల భజన, ఆహుతులను ఆకట్టుకున్నది. మంగళవారం ఉదయం గణపతి పూజ, సకల దేవతా హోమాలు తదితర కార్యక్రమాలను శతాధిక ప్రతిష్టాచార్యులు బేతోజు సత్యనారాయణ శాస్త్రి బృంద సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారి విగ్రహాలకు పై బియ్యం, పువ్వులు, పండ్లు సమర్పించి తమ మొక్కలు చెల్లించుకున్నారు.

# పేదలకు సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక మార్పు





### నూతన రేషన్ కార్డులను ప్రారంభించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే వీరేశం

**కట్టంగూర్, జూలై 29, ప్రభాతవార్త,** సమాజం లోని 84 శాతం మంది ప్రజలకు సన్నబియ్యం ఇవ్వడం దేశంలోనే చారిత్రాత్మక, విప్లవాత్మక మార్పు అని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం అయన నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని కట్టంగూరు మండల కేంద్రంలో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధి దారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సన్న బియ్యం పై 10 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నామని, దేశంలో ఏ రాష్ట్రంలో సన్నబియ్యం ఇవ్వడం లేదని, రైతులు సన్న వడ్లు పండించేలా ప్రోత్స హించి వారి నుండి వడ్లు సేకరించి మిల్లుల ద్వారా సన్నబియాన్ని చేయించి 57 రూపాయలకు కిలో సన్న బియ్యాన్ని కొనుగోలు చేసి ప్రజలకు ఉచితంగా ఇస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుందని, నకిరేకల్ నియోజకవర్గంలోని 72,284 కార్డులు ఉండేవని కొత్తగా 8231 కార్డులు ఇచ్చామని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గం లోని అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ తో పాటు, నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. జిల్లాలో ఇరిగేషన్ పనులు అత్యంత వేగవంతంగా చేయిస్తామని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. రేషన్ షాపు డీలర్లకు ఇచ్చే కమిషన్ విషయం పై ఫైలు సమర్పించాలని వేదికపై ఉన్న ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ జోహార్ ని ఆదేశించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రేషన్ కార్డులు రావడం వల్ల అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదవారికి అందుతాయన్నారు. నల్గొండ జిల్లాలో 62,700 మందికి కొత్త కార్డులు ఇవ్వడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యంతో పాటు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, 60 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని రేషన్ కార్డులు రానివారు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. నకిరేకల్ నియోజకవర్గంలో అయిటిపాముల ఎత్తిపోతల పథకం కింద పెండింగ్లో ఉన్న భూసేకరణ బిల్లులను మంజూరు చేయాలని, అలాగే బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు కింద ఉన్న భూసేకరణ నిధులు విడుదల చేయాలని కోరారు. ఇందుకు మంత్రి స్పందిస్తూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో నీటిపారుదల భూసేకరణకు సంబంధించి ఎంత త్వరగా భూసేకరణ చేస్తే అంత త్వరగా నిధులు విడుదల చేస్తామని చెప్పారు. రెవెన్యూ, అటవీ భూములకు సంబంధించి భూ సేకరణ విషయంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు పూర్తి వివరాలతో హైదరాబాదులో ఏర్పాటు చేసే సమీక్షకు రావాలని ఆదేశించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టుల్లో నీరు వచ్చిందని, ప్రత్యేకించి బ్రాహ్మణ వెల్లెముల ద్వారా సాగునీరు రావడం పట్ల రైతుల కళ్ళల్లో సంతోషం కనబడుతున్నదని, అయిటిపాముల పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్. చౌహన్ మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రులు లబ్ధి దారులకు రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను పంపిణీ చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞానప్రకాష్ రావు, ఇతర అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీలు చామల శ్రీనివాస్, రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, కొండ లింగస్వామిగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పుట్టా నరసింహారెడ్డి, గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల సుకన్య, పెద్ది యాదగిరి, వల్లపు శ్రీనివాస్ రెడ్డి, గద్దపాటి దానయ్య, అయితగోని నారాయణ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# కార్మిక చట్టాల పరిరక్షణ కోసం ఉద్యమించాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు ..

**నల్లగొండ ప్రభాతవార్త జూలై 29 :** కార్మిక చ్ చాలా చట్టాల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఏఐటియూసి అనుబంధ సివిల్ సప్లై హామాలి వర్కర్స్ యూనియన్ నల్లగొండ జిల్లా సమావేశం బి. మహేష్ అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని అన్నారు. సంస్కరణల పేరుతో కార్మిక చట్టాలను కుదించి, కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నారని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు చెప్పిన ప్రభుత్వం అమలు చేయకుండా నిరక్ష ్యం చేస్తుందని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్యల వారధిగా ఉంటూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవసర వస్తువులను సరఫరా చేస్తున్న కార్మికులను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా కూలి రేట్లు లేవనీ, హమాలీ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం ఇవ్వాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు మాట్లాడుతూ దేశంలోని హమాలి కార్మికులకు సమగ్ర చట్టం లేకపోవడం వల్ల రక్షణ కరువై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. హామాలిలకు ప్రమాద బీమా రూ. 10 లక్షల కల్పించాలని, నూతన గోదాంలను నిర్మించాలని ఆయన కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ప్రజలకు బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులు కూడా సివిల్ సప్లై ద్వారా అందివ్వాలని కోరారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా మార్చి వేస్తూ పెట్టుబడిదాలకు అనుకూలంగా చేస్తున్నారని ఆరోపించారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని హక్కుల సాధన కోసం హమాలి కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, సివిల్ సప్లై హామాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొనకొండ వెంకన్న, ఉపాధ్యక్షులు బి. మహేష్, నాగరాజు, అశోక్, కృష్ణయ్య, రఘు, శ్రీనివాసులు, రవి, శ్రీశైలం, రమేష్, శివ, ధర్మతేజ, లింగం, నాగార్జున లింగస్వామి, గోపి, బాలస్వామి, శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఏఓయు రీజినల్ కోఆర్డినేటర్ కు సన్మానం

నల్లగొండ ప్రభాతవార్త జూలై 29 :నలగొండ జిల్లా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కోఆర్డినేటర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బొజ్జ అనిల్ కుమార్ ని ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ గౌరవప్రదంగా కలిసి పూల మొక్క బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా చదువు దూరమై చదువుకోవాలని ఆలోచన ఉన్న ప్రతి ఒక్కరికి సహకారం అందించి జిల్లా అభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషించే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో చిప్పలపల్లి స్వామి, సెంట్రల్ కమిటీ నెంబర్ కొండేటి నరేష్, గౌరవ సలహాదారులు కందుల విజయ్ కుమార్, జిల్లా కో కన్వీనర్ వినోద్ చారి, హ్యూమన్ రైట్స్ నాయ కులు అమృతరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు కాసర్ల లింగస్వామి, రాష్ట్ర కార్యదర్శి బాకీ తరుణ్, జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న, జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ గోపి నాయక్, సునీల్, సురేందర్, భగవాన్, తదితరులు పాల్గొన్నారు.






## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### డ్రగ్స్ గంజాయి, ఆన్లైన్ బెట్టింగ్ ను నిర్మూలించాలి.. యువ చైతన్య సైకిల్ యాత్ర టీం లీడర్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్



**నల్లగొండ ప్రభాతవార్త జూలై 29:** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సైకిల్ యాత్ర టీం లీడర్ మల్లం మహేష్ పిలుపునిచ్చారు. సమాజంలో డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలు మద్యపానం వల్ల యువత చెడు వ్యసనాల బారినపడి తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. డ్రగ్స్ గంజాయి నిర్మూలన ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను రద్దు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యువ చైతన్య సైకిల్ యాత్ర 6వ రోజైన మంగళ వారం నల్గొండ లో పలు కళశాలలో జరిగిన సభ లో మాట్లా డారు. గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల పల్లెల్లో డ్రగ్స్ గంజాయి యువతను చెడు మార్గంలో పట్టిస్తుందని అన్నారు. డ్రగ్స్ గంజాయి బారిన పడుతున్న యువత సామాజిక బాధ్యతలు మరిచిపోయి అనేక అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, పాలక ప్రభుత్వాలు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగ యువతను డ్రగ్స్ గంజాయి మత్తులో మద్యం మత్తులో ముంచుతున్నారని విమర్శించారు. డ్రగ్స్ గంజాయి నిర్మూలించాల్సిన బాధ్యత ప్రభుత్వం పోలీసు యంత్రాంగంతో పాటు ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు .కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది ఇప్పటివరకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలు కల్పించడం లేదు కేవలం కొన్ని లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసిందన్నారు. నిరుద్యోగ సమస్యపై కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదనీ, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోగా నిరుద్యోగ యువతను మతం మత్తులో కులం మత్తులో డ్రగ్స్ గంజాయి మత్తులో ఉండేలా పాలన సాగిస్తుందనీ, యువతను తమ ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటుందన్నారు. యువ చైతన్య సైకిల్ యాత్ర టీం మేనేజర్ డి వై ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్ మాట్లాడుతూ ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ల మూలంగా లక్షల రూపాయలు అప్పుల పాలై జీవితాలను కోల్పోతున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లపై రాష్ట్ర ప్రభుత్వం నియంత్రణ పెట్టాలి వాటిని నిర్మూలించాలి ఆన్లైన్ బెట్టింగ్ యాప్ వెబ్సైట్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నకిరేకల్ లో ప్రారంభమైన సైకిల్ యాత్ర అన్ని నియోజక వర్గం తిరుగుతూ మిర్యాలగూడ లో ఆగస్టు 2న ముగుస్తుందన్నారు. యాత్రకు జేవీవి రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి, సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు భీమా గాని గణేష్ సంఘీభావం తెలిపారు. కార్య క్రమంలో బృందం సభ్యులు గుండాల నరేష్, వడ్డగాని మహేష్, పాలాది కార్తీక్, పోకల శశిధర్, సుకుమార్, పగిళ్ల సాయి తేజ, రాజేష్, కిరణ్, వేణు, జాల ఆంజనేయులు, రఘువరన్, గోపి, నరేష్ ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు



**హాలియా, ప్రభాతవార్త, జులై 29:** హాలియా స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవా లయంలో కొలువై ఉన్న అనంత నాగ దేవత పంచామృత అభిషేకము, అష్టోత్తర శతనా మార్చనలు, పుట్ట వద్ద మహిళలు ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో జరిపారు. ఈ కార్యక్రమంలో హాలియా పరిసర గ్రామాల నుంచి భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించారు. స్థానా చార్యులు గోవర్ధన రాఘవా చార్యులు పర్యవేక్షణలో శ్రీరామాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# దళితులపై కేసులు ఎత్తివేయాలని, భూమిపై హక్కు కల్పించాలని వినతి

*మునగాల జులై 29 ప్రభాతవార్త*

మండల పరిధిలోని గణపవరం గ్రామంలో చెరువుశిఖం భూమి విషయమై గత సంవత్సర కాలంగా గ్రామానికి చెందిన దళిత కుటుంబాలపై అక్రమంగా కేసులు నమోదు చేస్తూ తమని ఇబ్బందులకు గురిచేస్తున్న మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పై తక్షణమే శాఖా పరమైనచర్యలు తీసుకొని ఆయనను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు పలువురు దళితులు ధర్నా నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ రామకృష్ణారెడ్డి కి వినతి పత్రం అనంతరం వారు మాట్లాడుతూ గణపవరం గ్రామంలోని చెరువు భూమిలో భూమి యాజమాన్య హక్కు కల్పించి నిరుపేదలైన దళితులకు సేద్యం చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు.గత సంవత్సర కాలంగా దళితులపై పెట్టినఅక్రమ కేసుల్ని ఎత్తివేయాలని వినతి పత్రాన్ని అందజేశారు, తదుపరి స్థానిక అంబేద్కర్ విగ్రహం నందు దళితులపై అక్రమ కేసులు నమోదును నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి తమ యొక్క నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. భూమి లేని నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన తాము గణపవరం చెరువు శిఖం భూమిలో ఎన్నో ఏళ్లుగాసేద్యం చేసుకుని



బ్రతుకుతుండగా, అదే గ్రామానికి చెందిన గోపిరెడ్డి .నాగిరెడ్డి అనే 20 ఎకరాల భూస్వామి తమపై దౌర్జన్యంగా గత సంవత్సర కాలంగా తప్పుడు కేసులు పెడుతూ తమ తాతల తండ్రుల నుంచి భూమిని నమ్ముకొని బతుకుతున్న తమను కావాలని పలు రకాలుగా ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. డబ్బులు వెదజల్లి అక్రమ కేసులు తమపై బనాయించి స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారని బాధిత దళిత కుటుంబాలకు చెందిన సూరేపల్లి రాములు, సూరేపల్లి గోపి, సూరేపల్లి శ్రీను,సూరేపల్లి రమేష్ తదితరులు తమ యొక్క ఆవేదనను వెళ్ళబుచ్చారు, సెంటు భూమిలేని తాము తిండి గింజల కోసం కుటుంబ పోషణ కోసం చెరువు శిఖం భూమిలో సేద్యం చేస్తున్నామని తెలిపారు .చెరువులో సమృద్ధిగా నీళ్ళు ఉన్నప్పుడు పంట చేసుకునే వీలు లేక , చెరువులో నీళ్ల లేక తెలియనప్పుడు మాత్రమే సేద్యం చేస్తూ జీవనం గడుపుతున్నామని అలాంటి తమపై కావాలని నాగిరెడ్డి ఇబ్బందులకు గురి చేస్తూ అధికార బలంతో, డబ్బు బలంతో తమపై అక్రమంగా కేసులు బనాయించి తమను సమాజంలో తప్పుడు వ్యక్తులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తూ,మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమే తాము గతంలోనే జిల్లా కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేశామని ఎక్కడ సరైన న్యాయం జరగకపోవడంతో నేడు తాము నిరసనను తెలియజేస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా రెవెన్యూ, పోలీస్ అధికారులు దళితులు గా మాకు జరుగుతున్న అన్యాయంపై సమగ్రంగా విచారించి న్యాయం చేయాలని కోరారు, ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం, బిఆర్ఎస్ మునగాల పట్టణ అధ్యక్షుడు ఉడుం. కృష్ణ బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ఎల్పి. రామయ్య, కాంగ్రెస్ పార్టీ గణపవరం గ్రామ శాఖ అధ్యక్షుడు సూరేపల్లి. రమేష్ , ఎమ్మార్పీఎస్ నాయకులు, సూరేపల్లి పిచ్చయ్య, సూరేపల్లి కోటయ్య, సూరేపల్లి వెంకన్న, మాతంగి భిక్షం, బచ్చలకూరి వెంకటేష్, సూర్యపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పథకం పేదల ఆకలి తీర్చే అక్షయపాత్రలాంటిది

## - రాష్ట్రంలో 7 లక్షల 95 వేల కొత్త కార్డులు
## - రూ.396 కోట్లతో దొండపాడు ప్రాంతానికి లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు
## - సంక్షేమం, అభివృద్ధితో హుజూర్‌నగర్‌ను రాష్ట్రంలో ముందుంచుతా

### .. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ జులై 29 ప్రభాతవార్త*

ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు అందిస్తున్న సన్న బియ్యం పథకం పేదల ఆకలి తీర్చే అక్షయపాత్ర లాంటిదని పౌరసరఫరాలు, భా రీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నా రు. మంగళవారం పట్టణంలోని నియోజక వర్గ ంలోని అర్హులైన నిరుపేదలందరికీ ఆహార భద్రతా తెల్ల రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభంలో జిల్లా ఇంఛార్జ్ మంత్రి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాం గుల సంక్షేమశాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్‌కు



97.90 లక్షల కార్డులకు ఉచిత సన్నబియ్యం అందిస్తున్న గొప్ప ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. రూ.396 కోట్లతో ని యోజకవర్గంలోని దొండపాడు ప్రాంతంలోని 10 వేల ఎకరాలకు నీరందించే నిర్మించనున్న రాజీవ్ గాంధీ లిఫ్ట్

సంక్షేమం, అభివృద్ధితో ముందుకు తీసుకువెళుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ ప్రాంత మంత్రిగాఉండటం ఇక్కడి ప్రజల అదృష్టం అన్నారు. ప్రభుత్వంపై కోట్లాది రూపాయల భారం పడుతున్నా పేదవాడి ఆకలి తీర్చడం కోసం సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు పేదలందరికీ సన్నబియ్యం అందించడం గొప్ప విషయమన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కా ర్డులు, ఇందిరమ్మ ఇండ్లతోపాటు 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, నిరుద్యోగులకు ఎన్నో ఉద్యోగాల కల్పనతో తెలంగాణరాష్ట్రాన్ని అభివృద్ధి





మార్, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు సంవత్సరాది ఉగాదిరోజు హుజూర్‌నగర్ కేంద్రంగా సిఎం రేవంత్‌రెడ్డి ద్వారా ప్రారంభించిన సన్నబియ్యం పథకం తర్వాత రెండవ పథకం అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించడం అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో హుజూర్‌నగర్ కేంద్రంగా ప్రా రంభించిన ఈ రెండు పథకాలు అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలో 7 లక్షల 95 వేల కొత్త రేషన్ కార్డులు అందించడమే కా కుండా రూ.13 వేల కోట్లతో ఇరిగేషన్ పథకంకు క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు ఆయన ప్రకటించారు. అంతేగాకుండా హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో ఎన్నో ఎత్తిపోతల పథకాలతో బీడు భూములను పంటపొలా లుగా మార్చామని ఇది తనకు ఎంతో సంతోషాన్ని అందించిందన్నారు. 18 సంవత్సరాల తర్వాత సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. నల్లగొండ జిల్లా ఇంఛార్జ్ మంత్రి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమశాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్‌కుమార్ మాట్లా డుతూ హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలను చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్.సివిల్ సప్లయ్ ప్రిన్సిపల్ సెక్రటరీ డీఎస్.చౌహాన్,జిల్లా ఎస్పీ కె.నర్సింహ, అదనపు కలెక్టర్ పి.రాంబాబు,ఆర్డీవో శ్రీనివాసు లు, డీఎస్‌వో మోహన్‌బాబు,మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా దేశ్‌ముఖ్,తన్నీరు మల్లికార్జున్ రావు, దొంగరి వెంకటేశ్వర్లు, సుబ్బారావు, యరగాని నాగన్నగౌడ్, శివరాంయాదవ్,గుండు రామాంజిగౌడ్,చక్కెర వీరారె డ్డి, తహసిల్దార్లు, రెవిన్యూ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు,రేషన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

# గంధ మల్ల ప్రాజెక్టును పూర్తి చేస్తాం...
## నూతన రేషన్ కార్డులను పంపిణీ ప్రారంభించిన ఉత్తమ్ ,అడ్లూరి , బీర్ల



*ఆలేరు జులై 29 ప్రభాతవార్త*

ఆలేరు నియోజకవర్గంలో గంధ మల్ల రిజర్వాయర్ 500 కోట్లు, భూమి కొనుగోలుకు 27 కోట్లు నిధులు మంజూరు చేసి రిజర్వాయి పనులు పూర్తి చేస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. మంగళవారం ఆలేరు పట్టణంలో దినేష్ గార్డెన్ లో ఆహార భద్రత కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కు





ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు బంగారు భవిష్యత్ ఉందని, ఆలేరు అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉండేవని, మా ప్రభుత్వం అధికారం చేపట్టిన 18 నెలలలోనే 7 లక్ష 95 వేల రేషన్ కార్డు ఇచ్చిన ఘనత ఇందిరమ్మ రాజ్యం తోనే సాధ్యమైందని అన్నారు. ప్రతి పేదోడు సన్న బియ్యం ఇష్టంతో తింటున్నారని పేర్కొన్నారు

జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...గత ప్రభుత్వం 10 ఏండ్ల పాటు పేద వారి పై దృష్టి పెట్టలేదని ప్రజాపాలన పేదల ప్రభుత్వం వచ్చాక ప్రతి పేద వారు కడుపు నిండా అన్నం తినాలనే గొప్ప లక్ష్యంతో ఇందిరమ్మ రాజ్యంలో నూతన రేషన్ కార్డుల ద్వారా ప్రతి లబ్ధిదారుకు నెలకు 6 కిలోల చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదవారికి అందుతున్నాయని అన్నారు.అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వడమే లక్ష్యంగా తీసుకొని ప్రభుత్వం మహిళల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు. ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ... తెలంగాణ పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదని , ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి ఏ బియ్యంతో అయితే తింటున్నారో అదే విధంగా ప్రతి పేద ప్రజలు కడుపునిండా అన్నం తినాలని దృఢ సంకల్పనతో గొప్ప కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వచ్చిన మొదటిలోనే మహిళలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు.భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రం ప్రజాపాలనలో బాగంగా పేదలు, రైతులు,పై ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తూ అన్ని సంక్షేమ పథకాలతో ముందుకు తీసుకెళ్తుందన్నారు.అనంతరం అర్హులైన లబ్ధిదారులకు మంత్రుల చేతి మీదగా రేషన్ కార్డులు, చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో బిసి ఫైనల్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అధికారి చౌహాన్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, తహసీల్దార్ వి. ఆంజనేయులు,డి టీ ప్రదీప్, ఆర్ ఐ పూర్ణ చందర్, ఎంపీడీఓ సత్య ఆంజనేయ ప్రసాద్,మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి,జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, పట్టణ మండల అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, కంద్రాజ్ వెంకటేశ్వరరాజు, ఓ బి సి కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం, ముదిగొండ శ్రీకాంత్, మల్లెల శ్రీకాంత్, కుళ్ళ నర్సింహులు, అంగడి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

*హుజూర్‌నగర్‌టౌన్ జులై 29 ప్రభాతవార్త*

పట్టణ పరిదిలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ఈనెల 31న ఇంటర్‌మీడియట్‌లో చేరేందుకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ దున్న వెంకటేశ్వర్లు మంగళవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. కళాశాలలో ఎంపిసి, బైపిసి గ్రూప్ లలో మిగిలిపోయిన సీట్లకు 31న నిర్వహిస్తున్న స్పాట్ అడ్మిషన్లకు వచ్చే విద్యార్థులు అడ్మిషన్‌కు అవసరమైన అన్ని ఒరిజినల్, జిరాక్స్ ధృవపత్రాలు తీసు కు రావాలని కోరారు. సీటు పొందిన విద్యార్థులకు ఉచిత భోజన వసతితోపాటు అర్హులైన అధ్యాపకులచే విద్యాబోధన ఉంటుందని

# ఉచిత వ్యాధి నిరోధక టీకాలను సద్వినియోగం చేసుకోవాలి



*మిర్యాలగూడ. జులై 29 ప్రభాతవార్త:*

వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రధానమైన పశుసంపదను రోగాల బారి నుండి కాపాడుకునేందుకు ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా అందిస్తున్న ఉచిత టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్య సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి. రమేష్ అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 29 నుండి వచ్చే నెల 8 వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత నీలి నాలుక వ్యాధి ( మూతి వాపు రోగం) నివారణ టీకా కరణ కార్యక్రమాన్ని ఆయన మంగళవారం మిర్యాలగూడ పశుసంవర్ధక సహాయ సంచాలకులు జూలకంటి వెంకటరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు వైద్యులు,సిబ్బంది బృందాలుగా ఏర్పడి నిర్వహిస్తున్న ఈ టీకా కరణ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ముందస్తుగా తమ పశు సంపద, జీవాలను రోగాల బారిన పడకుండా కాపాడుకోవచ్చన్నారు. ఈ టీకాలు కార్యక్రమాన్ని గొర్రెల పెంపకం సహకార సంఘాల బాధ్యులు సభ్యులు రైతులకు తెలియజేసేలా చర్యలు చేపట్టాలన్నారు. టీకా కరణ కార్యక్రమంలో భాగంగా బృంద నాయకులు నజీర్, డాక్టర్ నాయిని దుర్గా రమాదేవి, డాక్టర్ జ్ఞానేశ్వర్ ప్రసాద్ ల ఆధ్వర్యంలో ఆలగడప, చింతపల్లి, పచ్చా రు గడ్డ, వెంకటాద్రిపాలెం, గూడూరు గ్రామాలలో3,644 మేకలకు,గొర్రెలకు టీకాలు వేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు సిబ్బంది జానీ పాషా, కృష్ణ, నాగేందర్, రమ్య, నాగరాజు యాదవ్, శ్రీకాంత్, గోపాల మిత్రులు మైత్రిలు, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, చిర్ర మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం, పరిశుభ్రతకు కృషి చేయాలి

## ..అదనపు కలెక్టర్ రాంబాబు

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 29 ప్రభాతవార్త*

పచ్చదనం, పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రత్యేక అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని బిసి బాలికల వసతిగృహం పరిశీలించి వన మహోత్స వం కార్యక్రమంలో పాల్గొని మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ ప రిరక్షణకు ప్రతి ఒక్కరు కృషిలో భాగంగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. అలాగే అనంతరం బాలికల ఉన్నతపాఠశాలను సందర్శించి అక్కడ ఇంకుడు గుంత నిర్మాణం, వర్మికంపోస్ట్ తయారు చేయుటకు నిర్మించిన గుంతను పరిశీలించి ప్రారంభించారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ క మీషనర్ కె.శ్రీనివాసరెడ్డి,హాస్టల్ వార్డెన్ శ్రీలత,హెచ్ఎం జయప్రద,శానిటరీ ఇన్‌స్పెక్టర్ మెరిగ అశోక్,మున్సిపల్ ఏఈ వినోద్,ఉపాధ్యాయ బృందం,ము న్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని మంత్రి ఉత్తమ్‌కు వినతి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 29 ప్రభాతవార్త*

పేద ప్రజలు ఎదుర్కొంటున్న రేషన్, ఇతర ప్రభుత్వ సేవల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఓయు జెఏసి నాయకులు సోమగాని నరేందర్‌గౌడ్‌మంగళవారం పౌరసరఫరాలు, భారీ నీటిపారు దలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మంగళవారం హుజూర్‌నగర్‌లో ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. కొత్త గా రేషన్ కార్డు పొందిన వారికి గృహజ్యోతి పథకం వర్తింపజేయాలని కొత్త కార్డులు పొందిన లబ్దిదారులకు ఆగష్టు నెల నుంచి సన్నబియ్యం ఇవ్వాలన్నా రు. ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై చర్యలు తీసుకోవడంతోపాటు విద్యాహక్కు చట్టం 2009ని తెలంగాణ రాష్ట్రంలో సక్రమంగా అమలయ్యేలా చూడటంతోపాటు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.

# దొడ్డా పద్మ మృతి పట్ల సంతాపం

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 29 ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు, మాజీ శాసనసభ్యుడు దివంగత దొడ్డా నర్సయ్య సతీమణి దొడ్డా పద్మ మంగళవారం హైద్రాబాద్‌లో అనారోగ్యంతో మృతి చెందటం పట్ల హుజూర్‌నగర్ ప్రాంతానికి చెందిన సిపిఐ నాయకులు ఎల్లావుల రాములు, గుండు వెంకటేశ్వర్లు, దొంతగాని సత్యనారా యణ,దేవరం మల్లీశ్వరి,సోమగాని కృష్ణ,జడ శ్రీనివాస్,ఎల్లావుల రమేష్‌లు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డా నర్సయ్య అడుగు జాడల్లో నడిచి భూమి కోసం, భుక్తి కోసం జరిగిన పోరాటాల్లో పాల్గొన్న వీరనారి దొడ్డా పద్మ అన్నారు. ఆమె మృతి పార్టీకి తీరనిలోటని అన్నారు. బుధవారం చిలుకూరులో ఆమె అంత్యక్రియలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంత్య క్రియలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు,జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి,జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తదిత రులు పాల్గొంటారని అన్నారు.



# మోడల్ స్కూల్లో ఘనంగా 5వ వార్షికోత్సవ వేడుకలు

*తిరుమలగిరి జూలై 29 ప్రభాతవార్త.*

ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎం శ్రీ) నూతన జాతీయ విద్యా విధానం 5వ వార్షికోత్సవ వేడుకలను తిరుమలగిరి మండల పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఇట్టమల్ల శాంతయ్య ముఖ్య అతిథులుగా హాజరై పీఎం శ్రీ స్కూల్ గా ఎంపిక కాబడిన మోడల్ స్కూల్లో నూతన జాతీయ విద్యా విధానం ఐదవ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన పీఎం శ్రీ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్కారు పాఠశాలలను ఆధునిక పరిశోధన కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం ప్రవేశపెట్టిందని, భారత ప్రభుత్వం ప్రారంభించిన కేంద్ర ప్రాయోజిత పథకం కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలు అలాగే కేంద్రీయ విద్యాలయ సంఘటన్, నవోదయ విద్యాలయ సమితి పర్యవేక్షణలో 14500 కి పైగా పీఎం శ్రీ పాఠశాల స్థాపించడం దీని లక్ష ్యం అన్నారు. ఈ పాఠశాలలో ప్రతి విద్యార్థికి సమ్మిళితమైన మరియు స్వాగతించే వాతావరణ ని సృష్టించడం వారి శ్రేయస్సు ను నిర్ధారించడం మరియు సుసంపన్నమైన అభ్యాస వాతావరణం అందించడం లక్ష ్యంగా పెట్టుకున్నాయన్నారు.విభిన్న శ్రేణి అభ్యాస అనుభవాలను అందించడం మరియు విద్యార్థులకు మంచి భౌతిక మౌలిక సదుపాయాలను అందించడం దీని లక్ష ్యం అన్నారు. మరియు దోహదపడే ప బహువచనం ద్వా ఆ విధంగా ఏర్పడిన పాఠశాలలు దేశవ్యాప్తంగా 13070 ఏర్పాటయ్యాయని, తెలంగాణ రాష్ట్రంలో 832 , తెలంగాణ లో 31జిల్లాలో ప్రతి జిల్లాకు ఒక బెస్ట్ స్కూల్ గా ఎంపిక చేయడం జరిగింది. దీనికి విద్యార్థులు కష్టపడి చదివి ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించి పాఠశాలను రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా నిలబెట్టి ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం ప్రధానమంత్రి ప్రసంగాన్ని విద్యార్థులతో కలిసి వీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ అధ్యాపకులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# సైకిల్ యాత్ర విజయవంతం చేయాలి

## కంభంపాటి శంకర్

*మిర్యాలగూడ. జులై 29 ప్రభాతవార్త:*



సంక్షేమ హాస్టళ్ల సంరక్షణప్రభుత్వ విద్య పరిరక్షణ కై నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జరిగే ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్ర విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్ అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర పోస్టర్ల ను ఆవిష్కరణ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య హాస్టల్లనిరక్ష ్య విధానాలను ఎండ గడుతూ ఈనెల 30నుండి ఆగస్టు 6వరకు జరిగే ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ సంక్షేమ హాస్టల్ల సంరక్షణకై సంఘర్షణ సైకిల్ యాత్ర చేపట్టిన ట్లు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్గొండ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్. దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు న్యూమాన్. ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షుడు అనిల్. డివిజన్ నాయకులు అజయ్ తరుణ్. కల్యాణ్. కవిత.ప్రసన్న .నాగపుష్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ ఎస్ పి నీటిని విడుదల చేయాలి

*.నాగారం జూలై 29 ప్రభాతవార్త*



వ్యవసాయ సాగు నిమిత్తం ఎస్సారె స్పీ కాలువలోకి నీటిని విడుదల చేయాలని అంబేద్కర్ ఆర్ట్ అసోస ియేషన్ సంఘం రాష్ట్ర కోశాధికారి పేరాల వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సకాలంలో వర్షాలు రాక వ్యవసాయ సాగు కుంటు పడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం రైతులను విస్మరించింది అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు వీల్ చైర్ బహుకరణ

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 29 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని భవిత దివ్యాంగ కేంద్రం విద్యార్థులకు అలీంకో క్యాంప్ కాన్పూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంప్‌లో మంజూరైన ఒక వీల్‌చైర్, 3 టిఎల్ఎం కిట్స్ విద్యార్థులకు హుజూర్‌నగర్ ఎంఈవో సైదానాయక్ చేతుల మీదుగా మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో మా ట్లాడుతూ దివ్యాంగ చిన్నారులకు విద్య నేర్చుకోవడానికి అవసరమైన పరికరాలు సమగ్రశిక్ష అభియాన్ ద్వారా అందించబడటంతోపాటు వారికి విద్యాబుద్ధు లు నేర్పేందుకు ఐఈఆర్‌పి శిక్షకులు ఉన్నారని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుహాసిని,ఐఈఆర్‌పి శ్రీనివాస్,ఎల్‌డీఏ అలీం,జయరాజు,నాగమణి,విద్యార్థులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రావణ మంగళ గౌరీ వ్రతములు




మేళ్లచెరువు జూలై 29 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, మండలంలోని అన్ని గ్రామాల్లో, పలు దేవాలయాలలో భక్తుల నివాస గృహాలలో మంగళవారం శ్రావణ మంగళ గౌరీ వ్రతములు అంగరంగ వైభవంగా జరిగాయి. పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీహనుమా చాలీసాపారాయణములు, అభిషేకములు ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీవెంకటేశ్వర ఆలయంలో సహస్రనామ అర్చనలు, పారాయణములు శాస్త్రోక్తంగా జరిగాయి. కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సుదర్శన యాగములు, పూర్ణాహుతి, విష్ణు సహస్రనామ పారాయణము లు, పల్లకీ సేవలు, మంగళ గౌరీ వ్రతములు వైభవంగా జరిగాయి. భక్తుల నివాస గృహాలలో శ్రావణ మంగళ గౌరీ వ్రతములు భక్తి శ్రద్ధలతో నిర్వహిం చారు. కోదండ రామాలయంలో తమలపాకులతో అర్చనలు, అభిషేకములు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టిరాజకుమార్, సుదర్శనం ప్రసాదా చార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవశివాచార్య, మారేపల్లి పవన్కుమారా చార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 14 గ్రామ పంచాయితీలలో రూ.4 కోట్ల 40 లక్షల ఉపాధి పనులు

మేళ్లచెరువు జూలై 29 (ప్రభాతవార్త)

స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, ఏపివో కన్నెకంటి శైలజ మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో 2023..24 సంవత్సరంలో మండలంలోని 14 గ్రామ పంచాయితీలలో రూ.4 కోట్ల 40 లక్షల పనులు జరిగాయని, ఇట్టి పనులపై 16వ విడత సామాజిక తనిఖీ బృందం సోషల్ ఆడిట్ కార్యక్రమాలను అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నారని, 4వ తేది మండల పరిషత్ ప్రాంగణంలో ఓపెన్ ఫోరం మండలస్థాయి సోషల్ ఆడిట్ సభ ఉంటుందని తెలిపారు. 1.మేళ్లచెరువులో రూ.97 లక్షల 37 వేలు, 2.వెంకటరామాపురం రూ.16 లక్షల 28 వేలు, 3.ఎర్రగట్టుతండా రూ.10 లక్షల 60 వేలు, 4.వేపలమాదారం రూ.44 లక్షల 1వేయి, 5.వెల్లటూరు రూ. 1 లక్ష 38 వేలు, 6.హేమ్లతండా రూ.46 లక్షల 26 వేలు, 7.కప్పలకుంటతండా రూ.21 లక్షల 7వేలు, 8.కందిబండ రూ.49 లక్షల 25వేలు, 9. నల్లబండగూడెం రూ.18 లక్షల 28 వేలు, 10.మంగలికుంటతండా రూ.18 లక్షల 28 వేలు, 11.రేవూరు రూ.53 లక్షల 97 వేలు, 12.రామాపురంరూ.30లక్షల 63 వేలు, 13.యతిరాజపురంతండా రూ.22 లక్షల 80 వేలు, 14.రామాంజనేయ తండా రూ.10 లక్షల 1వేయి. మొత్తం మీద మండలంలో రూ.4 కోట్ల 40 లక్షల 19 వేలు ఉపాధి హామీ పనులు జరిగాయని వివరించారు. ఈ సమావేశంలో ఈసి అల్లుబెల్లి సందీప్రెడ్డి, ఎస్ఆర్పి కోలపాకసురేంద్ర బాబుతోపాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లబండగూడెంలో ఉపాధి హామీ గ్రామసభ



మేళ్లచెరువు జూలై 29 (ప్రభాతవార్త)

మండలంలోని నల్లబండగూడెం గ్రామంలో మంగళవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ బృందం సోషల్ ఆడిట్ కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. 2023..24 సంవత్సరం గ్రామంలో జరిగిన రూ.18 లక్షల 28 వేలు పనుల గురించి వివరిం చారు. ఈ సభలో ఏపివో కన్నెకంటి శైలజ, ఎస్ఆర్పీ కోలపాక సురేంద్రబాబు, గ్రామ కార్యదర్శి బండి రామకృష్ణ, డిఆర్పి వీరలక్ష్మి, అరుణతోపాటు పలువు రు అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్ దారుల జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయాలి

నేరేడుచర్ల జూలై 29 (ప్రభాతవార్త)

చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎం ఆర్ పి ఎస్ జిల్లా ఇన్చార్జి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ కోరారు. మంగళవారం నేరేడుచర్ల మండల కేంద్రంలో ఎమ్ ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు యడవెల్లి అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన చేయూత పెన్షన్ దారుల మండల సమావేశానికి హాజరై ప్రసంగించారు. ఆగస్టు 1న హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో శ్రీ లక్ష్మీ నరసింహ గార్డెన్స్ అండ్ ఫంక్షన్ లో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని చేయూత పెంచన్ దారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ పి ఎస్ అనుబంధ సంఘాల జిల్లా ఇన్ చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు, వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి గడ్డం కాశీం, జిల్లా అధ్యక్షులు చింత సతీష్, ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు పాల్వాయి ఉదయ్, ఇంజమూరి పున్నయ్య, గజ గంటి రాము, ఇంద్రాల పిచ్చయ్య ,కాలం శ్రీనివాసరావు ,బంటు పుల్లయ్య, వల్లెపు రూపా రాణి, వీర నాగలక్ష్మి ప్రశాంతి, గోపి ,రాజు ప్రదీప్, లక్ష్మణరావు, పల్లెపంగు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పులిచింతలకు వరద ప్రవాహం
## జెన్కో లో 105 మెగా వాట్ల విద్యుతుత్పత్తి

చింతలపాలెం, జూలై 29 (ప్రభాత వార్త):



నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి మొత్తం గేట్లు ఎత్తి నీరు విడుదల చేస్తుండడంతో పులిచింతలకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. మంగళవారం సాయంత్రం 8 గంటల వరకు ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థం 45.77 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 31.1643 టీఎంసీలకు చేరింది. పూర్తి నీటిమట్టం 175 అడుగులు కాగా, ప్రస్తుతం 164.63 అడుగులకు చేరింది. ప్రాజెక్టుకు ఇన్ఫ్లో 2,18, 473 క్యూసెక్కులు నమోదు కాగా, అవుట్ ఫ్లో 65,613 క్యూసెక్కులుగా నమోదయింది. ప్రాజెక్టు స్పిల్ వే 3 గేట్లు 2 మీటర్లు ఎత్తి 47,613 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. లీకేజీల ద్వారా 400 క్యూసెక్కులు, ప్రాజెక్టు ఎడమవైపున ఉన్న తెలంగాణ జెన్కో ద్వారా ద్వారా విద్యుత్ ఉత్పత్తి కోసం 17,600 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. పులిచింతల విద్యుత్ కేంద్ర సామర్థం 120 మెగావాట్లు కాగా, ప్రస్తుతం నాలుగు యూనిట్ల ద్వారా 105 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని జెన్కో ఎస్ ఈ దేశ్యా నాయక్ తెలిపారు.

## కృష్ణానది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చింతలపాలెం ( ప్రభాత వార్త) జూలై 29 :

కృష్ణానది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ తహసీల్దార్ సురేందర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి మొత్తం గేట్లు ఎత్తి నీటిని దిగువకువిడుదల చేస్తుండడంతో క్రిష్ణపట్టే తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అదే విధంగా మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దన్నారు.!!!పంచాయతీ కార్యద ర్శు లు ఆయా గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్నతాధికారులనువెంటనే సంప్రదించాలని సూచించారు.

## మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

మోటకొండూర్ జూలై 29 (ప్రభాత వార్త)

మండలంలోని కాటేపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన గందమల్ల గౌరమ్మ, కునూర్ దుర్గా ప్రసాద్ ల కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వై ఎస్ ఆర్ ఫౌండేషన్ అదినేత యెల్లంల సంజీవరెడ్డి మంగళవారం పరామర్శించి ఒక్కొక్కరి కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాటేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పడమటి రాంరెడ్డి, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధమల్ల నరసింహ, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, పచ్చిమట్ల మహేష్ కుమార్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల మాధవి బాబు , ఎమ్మె కృష్ణ, పచ్చిమట్ల రాజు గౌడ్, గంధమల్ల శ్రీను, వల్లాల వెంకటేష్, నాగరాజు, ఇమ్మడి నవీన్ నాయకులు మరియు కుంటుబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

నడిగూడెం, జూలై 29, (ప్రభాతవార్త):

కోదాడ నుండి రత్నవరం గ్రామానికి గంజాయిని తరలిస్తుండగా మంగళవారం పట్టుకున్నట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. రత్నవరం గ్రామానికి చెందిన రాహుల్ అభిషేక్ వాహనంపై గంజాయి తీసుకొస్తుండగా తనిఖీ చేయడంతో 200 గ్రాముల గంజాయి దొరికినట్లు ఎస్సై తెలిపారు.

## హుజూర్ నగర్ వార్త



## వెల్లటూరులో 4 వేల మొక్కలను నాటాలి, పెంచాలి

మేళ్లచెరువు జూలై 29 (ప్రభాతవార్త)

మండలంలోని వెల్లటూరు గ్రామంలో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమాలలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ వెల్లటూరు గ్రామంలో 4 వేల మొక్కలను శ్రద్ధగా నాటాలని, పెంచాలని కోరారు. ఈ కార్యక్రమాలలో గ్రామ కార్యదర్శి కొత్త ఉపేందర్తోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు ,గ్రామపెద్దలు, ప్రజలు, గ్రామపంచాయితీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## జాన్ పాడు మేజర్ కు నీటి విడుదల



నేరేడుచర్లజూలై 29 (ప్రభాతవార్త)

న్నాగార్జున సాగర్ ఎడమ కాలువ పరిధిలోని జాన్ పాడు మేజర్ కు మంగళవారం ఏఈలు ప్రసన్న,నవీన్ లు సాగునీరు విడుదల చేశారు. సాగునీరు 350 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు, జాన్ పహాడ్ మేజర్ పరిధిలోని సుమారు 33 వేల ఎకరాల ఆయకట్టుకు నీటిని విడుదల చేశామని మరో 100 క్యూసెక్కులు కూడా త్వరలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. రైతులెవరు నీటి కోసం అధైర్య పడవద్దు అని చివరి భూములకు సైతం నీరు అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసి చైర్మన్లు ఎస్ శ్రీనివాస్ రెడ్డి, యలం చెరువు రవీందర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్లు లక్ష్మయ్య, రాము, పవర్ ప్లాంట్ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు

## 58 వ రోజు కు చేరిన 100 రోజుల ప్రణాళిక

నేరేడుచర్ల జూలై 29 (ప్రభాతవార్త)

మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న100 రోజుల ప్రణాళిక మంగళవారం 58వ రోజు కు చేరింది, స్థానిక 13వ వార్డులోని జనిగబావి ఏరియా యందు తడి చెత్త పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు ,పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు వీధి వ్యాపారులు సిబిజి గ్రూపులో గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మాఆర్ పి లు సర్వే నిర్వహించారు. నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను,ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. 5వ వార్డు 14వ వార్డు నందు మొక్కలు నాటారు, 8వ వార్డు శాంతినగర్ నందు పాత పైప్ లైన్ డ్యామేజీ కావటం వలన నూతన పైప్ లైన్ ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మాఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావనసభ్యులు, పాల్గొన్నారు

## పారిశుద్ధ సమస్యలపై వినతి

నేరేడుచర్ల జూలై 29 (ప్రభాతవార్త)



నేరేడు చర్ల మున్సిపాలిటీ లో పారిశుద్ద సమస్యల పై మున్సిపల్ కార్యాలయంలో పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో మంగళవారంవినతి పత్రం అందజేశారు, ఈకార్యక్రమంలో పి ఓ డబ్ల్యు హుజూర్ నగర్ డివిజన్ అధ్యక్షురాలు చందనబోయిన లక్ష్మి , డివిజన్ కార్యదర్శి వేమునూరు పావని, డివిజన్ ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, మండల పి ఓ డబ్ల్యు అధ్యక్షురాలు పడిశాల మరియమ్మ, పట్టణ పిఒడబ్ల్యూ అధ్యక్షురాలు పసుపులేటి మల్లేశ్వరి, సిరికొండ శ్యామల, రూపాని చెన్నమ్మ,మీసాల సుజాత, షేక్ పర్వీన్, సట్టునాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

## రేపు గురుకులంలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

*రాజాపేట జూలై 29 ప్రభాతవార్త*

ఇంటర్మీడియట్లో ఈనెల 31వ, తేదీన స్పాట్ అడ్మిషన్లు తీసుకొని విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు ప్రిన్సిపాల్ సుధాకర్ మంగళవారం తెలిపారు.తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిణి ఆదేశానుసారం 20252026 విద్యా సంవత్సరానికి గాను రాజాపేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ,బీపీసీ లో మిగిలిన సీట్ల కొరకు స్పాట్ అడ్మిషన్లు ఈనెల 31వ తేదీ గురువారం ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. అనంతరం మెరిట్ ప్రకారం విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు తప్పకుండా వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ సుధాకర్ కోరారు.

## హిందూ దేవాలయాలకు రక్షణ లేకుండా పోయింది

*తుర్కపల్లి ,జూలై 29 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో హిందూ దేవాలయాలకు రక్షణ లేకుండా పోయిందని బిజెపి మండల అధికార ప్రతినిధి కందుకూరి వేణు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక వర్గానికి కొమ్ముకాస్తూ కేవలం వాళ్ల ఓట్ల బ్యాంకు కోసం హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను పట్టించుకోవడం లేదని అన్నారు. రోడ్లపై ఎన్ని దేవాలయాలు, మసీదులు, చర్చిలు ఉన్నా కానీ బంజారాహిల్స్ పెద్దమ్మ గుడిని కూల్చివేయాల్సిన అవసరం ఏమిటని అన్నారు. కనీసం గుడి యాజమాన్యానికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అర్థరాత్రి దేవాలయం కూల్చివేయడం సిగ్గుచేటని అన్నారు. ఫాతిమా కాలేజ్ పూర్తి చెరువులో కబ్జాలో ఉంటే పట్టించుకోరని అన్నారు. హిందూ మనోభావాలను దెబ్బతీసేలా చేస్తున్నారని, తక్షణమే దేవాలయాన్ని కూల్చిన అధికారులను సస్పెండ్ చేయాలని లేని పక్షంలో హిందువులంతా ఏకమై తగిన బుద్ధి చెప్తారని అన్నారు

## ప్రాథమిక కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

*ఆలేరు జులై 29 ప్రభాతవార్త*



శారాజిపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు ఓపీ, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్ పేషంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ తో పాటు, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రి కి వచ్చిన రోగులతో మాట్లాడి జబ్బు నయమయ్యేందుకు మందులు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులు, వాక్సిన్ అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు.ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్పుటం టెస్ట్ తీసుకోవడానికి టెక్నీషియన్స్ లేక ఇబ్బంది భువనగిరి ఆసుపత్రికి కి పంపవలసి ఉంటుందని వైద్యులు కలెక్టర్ తెలియజేయడంతో వెంటనే డి.ఎం.ఎచ్ ఓ తో మాట్లాడి వెంటనే టెక్నీషియన్ తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో పి హెచ్ సి డాక్టర్ భార్గవి, పి సి యాకన్న, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి ఇష్టంగా చదువుకోవాలి

*ఆలేరు జులై 29 ప్రభాతవార్త*



పి న్న వ య ు న ు లోనే ఎంతో కష్టపడి ఇష్టంగా చదివితే మంచి ప్ర యో జ కు లు అవుతారని డి ఈ ఓ సత్య నా రా య ణ అన్నారు. మంగళవారం ఆలేరు మండలం శారజీపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసూదన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన రచ్చ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రచ్చ రామ్ నరసయ్య, డాక్టర్ చిలుకు స్వామి, ఏ ఎన్ ఎం వనజ సహకారంతో 120 విద్యార్థిని విద్యార్థులకు ఉచిత క్రీడా దుస్తులు, బూట్లు,బెల్ట్ గుర్తింపు కార్డు లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరం గా ఉండాలని,. క్రమశిక్షణతో మెలుగుతూ విద్యను అభ్యసించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కత్తి నాగరాజు,పి ఏ సి ఎస్ డైరెక్టర్ చిలుక కిష్టయ్య, మాజి వైస్ ఎంపీపీ బెంజరం రవి, తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ సీపీఐ సభకు తరలిన నాయకులు

*రాజపేట జూలై 29 ప్రభాతవార్త*



రాజపేట మండలం నుండి మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం ఆధ్వర్యంలో వలిగొండలో జరుగుతున్న సిపిఐ జిల్లా మహాసభలకు 12 మంది ప్రతినిధుల బృందం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా చిగుళ్ల లింగం మాట్లాడుతూ రాజపేట మండలంలోని పలు సమస్యల పరిష్కారం కోసం మహాసభలో నివేదికన సమర్పించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించనున్నట్లు చెప్పారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

*రాజాపేట, జూలై 29 ప్రభాతవార్త*



రాజపేట మండలంలో నాగుల పంచమి వేడుకలు మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కుటుంబ సభ్యులతో సహా మహిళలు పుట్ట వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు. పుట్టలో పాలు పోసి సమీప ఆలయంలో పూజలు చేసి ఆలయ దర్శనాలు చేసుకున్నారు. నాగుల పంచమి విశిష్టతను రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు.

## పంటల నమోదు సర్వే చేసిన బృందం



*రాజాపేట జూలై 29 ప్రభాతవార్త*

రాజపేట మండలంలో 2024 25 సంవత్సరము రబీ సీజన్ కు సంబంధించి రేణికుంట, బేగంపేట గ్రామాలలో ఏఈఓ నమోదు చేసిన పంటల వివరాల నుండి ఎంపిక చేసిన 20 సర్వే నెంబర్లలో పంటల వివరాలకు ప్రత్యేక బృందం సర్వే నిర్వహించారు. జాయింట్ ఇన్స్పెక్షన్ లో భాగంగా ఎన్ఎస్ఎస్ ఓ అసిస్టెంట్ డైరెక్టర్ ఎండి ప్రమోద్, వ్యవసాయ శాఖ ఏ డి ఎస్. నీలిమ, ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయం ఉప గణాంక అధికారి పి శ్రీనివాస్ బృందం హాజరైనారు. రాజపేట మండలంలోని రేణిగుంట, బేగంపేట గ్రామాలలో ఎంపిక చేసిన సర్వే నంబర్ లలో పంటల నమోదు వివరాలను పరిశీలించినారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎస్ ఓ కవితా రాణి ,ఎంపీఎస్ ఓ శ్రీకాంత్ రెడ్డి, ఏ ఈ ఓ. వినిత లు పాల్గొన్నారు.

## పశువులకు వైద్య సేవలు అందించని డాక్టర్లపై చర్యకు డిమాండ్

*రాజాపేట, జూలై 29 ప్రభాతవార్త*



రాజపేట మండలంలోని గ్రామ, మండల స్థాయి పశువైద్యాధికారులు సరైన వైద్య సేవలు అందించక పోవడంతో పాడిపై ఆధారపడి జీవిస్తున్న రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆర్థికంగా నష్టపోతున్నట్లు రాజపేట మండలం సోమారం గ్రామానికి చెందిన బాధిత పాడి రైతు శీలం గోపాల్ రెడ్డి తన ఆవేదనను వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులకు తన గోసను వివరించుకున్నారు. గ్రామస్థాయి నుండి మండల జిల్లా స్థాయి వరకు పశువైద్య శాఖలోని డాక్టర్లు సేవలందించడం లేదని ఆరోపించారు. తన పాడి పశువుకు కాలు విరగడంతో వైద్య సేవల కోసం ఐదు రోజుల నుండి మొరపెట్టుకుంటున్నప్పటికీ స్పందించడం లేదని ఆయన అన్నారు. గతంలో వైద్యసేవలు అందకా పాడి పశువులు చనిపోయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే పాడిని నమ్ముకున్న రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొన్నదని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# యాదగిరి గుట్ట వార్త

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి. కలెక్టర్



*ఆలేరు జులై 29 ప్రభాతవార్త*

లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం ఆలేరు మండలం మంతపురి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, బిస్మిట్ పూర్తయిన వారికి లక్ష రూపాయలు అకౌంట్ లో జమ చేయబడతాయని అన్నారు. ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అధికారులు పర్యవేక్షి ంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ. సత్యాంజనేయ ప్రసాద్, యం.పి.ఓ.అనురాధ, హౌసింగ్ ఏ.ఇ. జ్యోతి, మంతపురి గ్రామ ప్రత్యేక అధికారి పి.చైతన్య ,పంచాయితీ కార్యదర్శి జి.శ్రీకాంత్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, మహిళ సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి



*తుర్కపల్లి, జూలై 29 ప్రభాతవార్త*

ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో 141 ఇండ్లకు గాను 70 ఏళ్ల పనులు నడుస్తున్నట్లు తెలిపారు. మిగతావారు కూడా త్వరలో ముగ్గు పోసుకొని ఇండ్ల పనులను ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ శ్రీరాములు, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ నరేష్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, పంచాయతీ కార్యదర్శి ఒగ్గు మధు, కరోబార్ పలుగుల ప్రశాంతి ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు

## రాజపేట లో హరే రామ నామ జప యజ్ఞం

*రాజాపేట, జూలై 29 ప్రభాతవార్త*

రాజపేటలోని మహిమాన్విత అతి పురాతనమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మర్కుక్ శ్రీ బావానంద స్వామి వారి ఆశీస్సులతో సోమవారం రాత్రి హరే రామ నామ జప యజ్ఞం జరిగింది. ఆలయ శాశ్వత అధ్య గౌరవాధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలు నిర్వహించారు. హరే రామ నామ జప యజ్ఞం అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ చేశారు. రాజపేట పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిదే వీరేశం మంజుల దంపతులు వారి కుటుంబ సభ్యులు ప్రసాద దాతగా ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, ఆడేపు శేఖర్, గౌటె బాలరాజు, డాక్టర్ చిన్నం చంద్రశేఖర్, కోనూరు బిక్షపతి, ఆనందం,భద్రయ్య తదితరులున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

*తుంగతుర్తి . జూలై 29. ప్రభాతవార్త*

వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని డాక్టర్ బైన రమ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అన్నారం జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడుతూ పాఠశాల యందు వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు.వర్ష కాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధి గ్రస్తుల నుండి ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చెందుతాయని అన్నారు. వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహార పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన , టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా సంభవించే అవకాశం



ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు.వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కె రవికుమార్, హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న ,యాదగిరి, ఆశాలు చిత్తలూరి రమ, నేలమ్మ ,మేరమ్మ ,పద్మ, ప్రధానోపాధ్యాయురాలు సునీత రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు

*తుంగతుర్తి. జూలై 29. ప్రభాతవార్త*

కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల/పాఠశాల లో ప్రస్తుత విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ లో స్పాట్ అడ్మిషన్లు చేపడుతున్నట్లు ప్రిన్సిపాల్ సంధ్యారాణి మంగళవారం ఓ ప్రకటన తెలిపారు. ఖాళీగా ఉన్న సిఇసి,హెచ్ఇసి గ్రూపుల్లో ఎంపికైన వారికి మార్కుల ఆధారంగా సీట్లు కేటాయిస్తామని తెలిపారు. విద్యార్థిని మార్చి 2025 పదవ తరగతి తెలుగు లేదా ఇంగ్లీష్ మాధ్యమంలో ఉత్తీర్ణురాలై ఉండాలి అని తెలిపారు. ఈనెల 31న ఉదయం 9 గంటలకు నిర్వహించే స్పాట్ అడ్మిషన్లకు అసలు ధ్రువీకరణ (కుల, ఆదాయ, జనన ధ్రువీకరణ, ఒరిజినల్ టి సి, బోనో ఫైడ్ ఆధార్ కార్డు ,) పత్రాలు , మూడు పాస్పోర్ట్ సైజు ఫోటోలు, మూడు సెట్ల జిరాక్స్ లతో హాజరుకావాలని తెలిపారు అదే రోజు సాయంత్రం అర్హుల జాబితా ప్రదర్శిస్తామని తెలిపారు.

## అక్రమ కేసులకు భయపడేది లేదు

*నూతనకల్.. జూలై 29 ప్రభాతవార్త*



..సోషల్ మీడియాలో బిఆర్ఎస్ పార్టీ తరపున అధికార పార్టీలో ఉన్న లోపాలను ఎత్తి చూపిస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలను నిరంతరం ఏదో ఒక సాకు చూపెడుతూ కేసుల పాలు చేస్తు అధికార పార్టీ అండదండలతో పోలీసు యంత్రాంగం అక్రమ కేసులు బనాయించడం ఏమాత్రం సమంజసం కాదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాల్లసింగారం గ్రామానికి చెందినటువంటి బిఆర్ఎస్ కార్యకర్తలు రోజువారి పనులు చేసుకుంటూ అధికార పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని సోషల్ మీడియాలో యాక్టివ్ గా పనిచేస్తున్న, పార్టీకి సానుభూతిపరులుగా ఉన్న కార్యకర్తలను 27వ తారీకు గ్రామ పంచాయతీ కార్యాలయం శిలాఫలకాన్ని ధ్వంసం చేశారన్న సాకుతో సంబంధం లేకుండా వేరువేరు ప్రాంతాల్లో ఉంటున్న వారిపై స్థానిక అధికార పార్టీ నాయకుల సహకారంతో పోలీసులు అనవసర కేసులు బనాయించడం, వారి కుటుంబాలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా చేయడం ఇది ఎంత మాత్రం మంచి పద్ధతి కాదని, ఏ విధమైన ఎంక్వయిరీ లేకుండానే ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం దేనికి సంకేతమని, పోలీసు యంత్రాంగం అధికార పార్టీ అండతో ప్రశ్నిస్తున్న వారిపై నిర్బంధమైన కేసులకు గురిచేసి ఈరోజు జరిగిన ఘటన మనసులో పెట్టుకొని ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో బిఆర్ఎస్ పార్టీ తరపున యాక్టివ్ గా ఉన్నటువంటి కార్యకర్తలను ఏదో రకంగా వారిని ఇబ్బందులకు గురి చేయాలని అధికార పార్టీ నాయకులు పోలీసు యంత్రంగాన్ని ఉపయోగించుకొని వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ ఇబ్బందుల గురి చేస్తే తస్మాత్ జాగ్రత్త చూస్తూ ఊరుకోమని, అధికారం ఎవరికి శాశ్వతం కాదని అలాంటి వాటికి తలొగ్గకుండా పోలీసు యంత్రాంగం పాక్షి కంగా పారదర్శకంగా కేసులను విచారించి దోషులు ఎవరో తేల్చాలి తప్ప ఏ విచారణ లేకుండానే తప్పుడు కేసులను బనాయించడం మంచి పద్ధతి కాదని పోలీసులు ఒకసారి ప్రతిపక్షం మీద కేసులు చేసేటప్పుడు పరిశీలన చేసుకోవాలని గతంలో జరిగిన ఘటన,ఈరోజు జరిగిన ఘటన బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని అవసరమైతే న్యాయ పోరాటానికి ఎంత దూరమైనా వెళ్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చూడి లింగారెడ్డి, గాదుదుల లింగరాజు యాదవ్, కొచ్చర్ల బాబు,బత్తుల విద్యాసాగర్,రేసు వెంకటేశ్వర్లు, కనకటి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేట్ ఉపాధ్యాయుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి.

*మోతె..జూలై 29 ప్రభాత వార్త.*



.ప్రైవేట్ ఉపాధ్యాయులకు ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, దీంతోపాటు గుర్తింపు కార్డు, ఆరోగ్య బీమా కార్డును వెంటనే జారీ చేయాలని టిపిటిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జె. నరసింహారావు డిమాండ్ చేశారు. సోమవారం మోతె మండల కేంద్రము,మామిళ్లగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రైవేట్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తక్కువ జీతాలు, అధిక పనిభారం తో సేవలందిస్తున్న ఉపాధ్యాయుల గౌరవాన్ని పరిరక్షి ంచాల్సి న బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు జాన్ మియా, జిల్లా కార్యదర్శి వీరయ్య, నరసయ్య, చాంద్ పాషా, డీ.రాములు , ఎస్ కె. సైదులు, కోటయ్య, చిరంజీవి, ఉపేందర్, మల్లేష్,వి.రమేష్ ,సునీత,స్వప్న, శ్రీలత, ప్రసన్న, గౌతమి, మౌనిక, శారద తదితరులు పాల్గొన్నారు.

## ఛలో కలెక్టరేట్ ను విజయవంతం చేయండి

*తుంగతుర్తి. జూలై 29. ప్రభాతవార్త*

కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 31న జరిగే ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (గిగిడి) జిల్లా కమిటీ సభ్యులు దర్శనం రమేష్ కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రంలో కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వలన కార్మిక వర్గం అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా దిన దిన గండంగా బ్రతుకును వెళ్లదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని గంటల పెంపు జీవో 282లో వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. నాలుగు లేబర్ కోడ్లని విరమించుకోవాలని, రాష్ట్ర అసెంబ్లీలో



లేబర్ కోడ్లని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ 26 వేల రూపాయల కనీస వేతనం చెల్లించాలని అన్నారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మిట్టగడప నాగయ్య,నాగార్జున్, కలకోట్ల సందీప్,బత్తుల మల్లయ్య, పెరక దానయ్య,మణమ్మ, కలకుట్ల ఎల్లమ్మ ,పానుగంటి అబ్బుమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఓంకార్ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేద్దాం

*సూర్యాపేట టౌన్, జూలై 29, ప్రభాతవార్త*

కామ్రేడ్ ఓంకా ర్ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎం సిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగులో సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ ఏపూరి సోమన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందు కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ పార్టీ సభ్యురాలు ఏపూరి పిచ్చమ్మ లకు రెండు నిమిషాలు సంతాపం ప్రకటించడం జరిగింది. అనంతరం వారుమాట్లాడుతూ ఎం సిపిఐయు వ్యవస్థాపక నాయకులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు ప్రారంభమైన సందర్భంగా మన జిల్లాలో ఆగస్టు 8వ తారీఖున రైతాంగ సమస్యలు, భూ పోరాటాల పై ఓంకార్ పాత్ర అంశంపై రౌండ్ టేబుల్ నిర్వహించాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశాలకు వామపక్ష అఖిలపక్ష పార్టీలను ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. కామ్రేడ్ ఓంకార్ ఏపూరు గ్రామంలో జన్మించి ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై చట్టసభలలో ప్రజా సమస్యలను తన సమస్యగా భావించి అనర్గళంగా రెండున్నర గంటలు అసెంబ్లీలో మాట్లాడి అసెంబ్లీ టైగర్ గా పేరు పొందారని తెలిపారు. శతజయంతి వార్షికోత్సవాలను సంవత్సరం పాటు నెలకు ఒక కార్యక్రమం చొప్పున పార్టీ జిల్లా కమిటీ తీసుకొని పనిచేయాలని అన్నారు. జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ ఎంపీ అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి జ్ఞాపకార్థం ఆత్మకూరు ఎస్ మండలం గట్టికల్లు గ్రామంలో బచ్చు కోటయ్య మొరపాక ఉగ్రయ్య ల సహాయ సహకారాలతో విగ్రహ నిర్మాణం కోసం స్థలం కొనుగోలు చేసినందుకు వారికి జిల్లా కమిటీ తరపున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తూ గట్టికల్లు గ్రామంలో విగ్రహ నిర్మాణ చేయుటకు పార్టీ జిల్లా నాయకత్వం పూనుకోవాలని ఆ దిశగా అన్ని గ్రామ శాఖలు పనిచేయాలని తెలిపారు. త్వరగా విగ్రహావిష్కరణకు సహకరించాలని ప్రజలకు ప్రజాతంత్ర వాదులకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నక్క శ్రీనివాస్, నలుగురి రమేష్, వేముల పెద్ద నరసయ్య, శ్రీరామోజు ఉమేష్ ,సోమగాని వెంకన్న నూక వంగు వైభవ్, గుంటక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## నూతన సాంకేతిక విధానంతో ఉద్యాన పంటలను సాగు చేయాలి

*సూర్యాపేట టౌన్, జూలై 29 ప్రభాత వార్త.*



రాయితీలను సద్వినియోగం చేసుకొని రైతులు నూతన సాంకేతిక విధానంతో ఉద్యాన పంటను సాగు చేయాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పిల్లలు మర్రి, బాలేంల, ఎర్కారం గ్రామంలో సాగు చేస్తున్న ఉద్యాన పంటల సాగును ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తక్కువ కాలంలో ఎక్కువ ఆదాయాన్ని అందించే ఉద్యాన పంటలను సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని తద్వారా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పంటలను పండించాలన్నారు. ఉద్యాన శాఖ ద్వారా పండ్ల తోటలకు కూరగాయ తొడలు పెంపకానికి, ఆయిల్ పామ్ తోట సాగు రైతుల అందిస్తున్నామన్నారు. తుంపర బిందు సేద్యం పరికరాలకు ఎస్ సి, ఎస్ టి రైతులకు ఉచితంగా, బీసీ రైతులకు 90 రాయితీ, జనరల్ రైతులకు 5 ఎకరాల వరకు 90 రాయితి ఐదు ఎకరాలు పైబడిన రైతులకు 80 రాయితి తొ డ్రిప్ అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, యనాల సుధాకర్ రెడ్డి, సురేష్,తొ పాటు రైతులు పాల్గొన్నారు..

## జెడ్పీటిసితో పాటు ఎంపిటిసిలు సర్పంచులను గెలిపించుకోవాలి

సంస్థాన్‌నారాయణపురం, జూలై 29 ప్రభాతవార్త

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటిసితో పాటు మెజార్టీ ఎంపిటిసి, సర్పంచు, వార్డు సభ్యులను గెలిపించుకునే బాధ్యత ప్రతి బిజెపి కార్యకర్తదేనని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల అమలల్లో విఫలమైందన్నారు. అనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకతకు గురౌతున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలకు వివరించాలన్నారు. బిసి రిజర్వేషన్ల పేరుతో స్థానిక ఎన్నికలను నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని, బిజెపి రాష్ట్రపతి ఎంపిక చేసే



అవకాశం వచ్చిన రెండు సార్లు ఎస్సీ, ఎస్టీలను రాష్ట్రపతినిగా చేసిందన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు దోనూరి వీరారెడ్డి, రానమగోని శంకర్, బచ్చనగోని దేవేందర్, జక్కలి రాజు, దూడల భిక్షం, దాసోజు భిక్షమాచారి, భాస్కర నర్సింహ, కిరణ్, వెంకటేశం, సుధాకర్‌రెడ్డి, శ్రీను, వినోద్‌కుమార్, నర్సింహ, బీరప్ప, గిరిబాబు, లక్ష్మీనారాయణ, రాజేందర్‌రెడ్డి, రాజేందర్, లింగస్వామి, శక్తి కేంద్రాల ఇంచార్జీలు తదితరులున్నారు.




## ఆంధ్ర తెలంగాణ కబడ్డీ క్లస్టర్ 7 లో రన్నర్ గా నిలిచిన విద్యాపీట్




నార్కట్‌పల్లి ప్రభాతవార్త

జులై 29 ఈనెల 25 నుంచి 27 వరకు కరీంనగర్ జిల్లా వివేకానంద సి బి ఎస్ సి రెసిడెన్షియల్ స్కూల్ లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సిబిఎస్ఇ క్లస్టర్ 7 బాలుర కబడ్డీ పోటీలలో నార్కెట్పల్లికి చెందిన శ్రీ విద్యాపీట్ పాఠశాల విద్యార్థులు అండర్ 17 విభాగంలో రన్నర్‌గా నిలిచి సిల్వర్ మెడల్ సాధించారు. అదేవిధంగా అండర్ 14 విభాగంలో పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచి రజత పతకాన్ని సాధించారు. గెలుపొందిన అండర్ 17, అండర్14 విద్యార్థులను, కోచ్ జగదీశ్వర్ రావు ను కామినేని యజమాన్యం ప్రశంసించారు. పాఠశాల ప్రిన్సిపల్ బిట్ర సుస్మిత మాట్లాడుతూ భవిష్యత్తులో క్రీడారంగంలో మరిన్ని విజయాలు సాధించి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను, కోచ్ ను అభినందించారు. బెస్ట్ డిఫెండర్ గా కన్నెబోయిన శ్రీజన్ కరీంనగర్ లో జులై 25 నుంచి 27 వరకు నిర్వహించిన ఆంధ్ర, తెలంగాణ 2 తెలుగు రాష్ట్రాల సిబిఎస్ఇ క్లస్టర్ 7 బాలుర కబడ్డీ పోటీలలో పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి కన్నెబోయిన శ్రీజన్ అండర్ 17 విభాగంలో బెస్ట్ డిఫెండర్ అవార్డును కైవసం చేసుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి బెస్ట్ డిఫెండర్ అవార్డును గెలుచుకున్న శ్రీజన్ ను పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, కోచ్ లు అభినందించారు.

## జాతీయ పోటీలకు ఎంపికవడం హర్షణీయం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 29



మండలంలోని చెరువుగట్టులోని నకిరేకల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చింతమల్ల నిపున్ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ – 2025లో 67-70 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించి, ఆగస్టు 7 నుంచి 13 వరకు ఉత్తరప్రదేశ్, గ్రేటర్ నోయిడాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించనున్నాడు. అదే గురుకుల పాఠశాల స్కూలుకు చెందిన మరో ఇద్దరు విద్యార్థులు బి.గౌతమ్, జి నికర చక్ర సేన,రాష్ట్రస్థాయి పోటీలకు కూడా ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం విద్యార్థులను ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ శాలువాతో సన్మానించి అభినందించారు. "పేద కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థులు ఈ స్థాయికి చేరటం గర్వకారణం. సరైన మార్గనిర్దేశం, శిక్షణ ఉంటే గ్రామీణ యువత ఎంతదూరమైనా వెళ్ళగలదని విద్యార్థులు నిరూపించారు. జాతీయ స్థాయిలోనూ మెరిసి రాష్ట్ర గౌరవాన్ని నిలబెట్టాలని ఆకాంక్షిస్తున్నాం" అని మేడి హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దరావత్ బాలోజీ, కోచ్ షేక్ పేట అకాడమీ హెచ్ శ్రీకాంత్, పాఠశాల పిడి కొంగరి వెంకటేశ్వర్లు, పిటి కే.మహేష్, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్. శ్రీనివాస్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ పి. ప్రసాద్, మరియు పాఠశాల ఉపాధ్యాయులు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## కొబ్బరికాయలు అమ్ముకొను హక్కు వేలం పాట

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 29

తెలంగాణ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఒక సంవత్సర కాల పరిమితి తేదీ 01. 08.2025 నుండి 31.07.2026 కొబ్బరికాయ లు అమ్ముకోను హక్కుకు మంగళవారం నాడు దేవస్థానం నందు టెండరు నిర్వహించబడినది. ఒక సంవత్సర కాల పరిమితికి నిర్వహించిన ఇట్టి బహిరంగ వేలం పాటలో కల్లూరి శివ రూ.75,55,555/ రూపాయలకు అధిక పాట పాడుకున్నారు.ఈబహిరంగ వేలం పాట నందు కార్యనిర్వాహణాధికారి ఎస్. నవీన్, సీనియర్ అసిస్టెంట్ ఎస్. ఇంద్రసేనారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ఇ. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తక్షణ ప్రవేశాలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 29

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల, కట్టంగూరు, నల్లగొండ జిల్లా లో ప్రస్తుత విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్‌లో మిగులు సీట్లకి తక్షణ ప్రవేశాలు చేపడుతున్నట్లు ప్రిన్సిపల్ శమంతకమణి తెలిపారు.ఎం.పి.సి. మరియు బై.పి.సి. గ్రూపుల్లో మిగిలివున్న సీట్లకు గాను ఎంపికైన వారికి సీట్లు కేటాయిస్తామని తెలిపారు.10 వ తరగతి, మార్చి 2025 లో పాస్ అయిన విద్యార్థులు, ఈ నెల 31 న ఉదయం 9 గంటలకు నిర్వహించే స్పాట్ అడ్మిషన్‌లకు ,అసలు ధృవీకరణ పత్రాలు (టి.సి, బోనఫైడ్, కుల, ఆదాయ, ఆధార్, రేషన్ కార్డు మరియు పదవ తరగతి మార్క్స్ మెమో), మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటు మూడు సెట్లు నకలు(జిరాక్స్) పత్రాలతో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల కట్టంగూరు (గాయత్రి పాలిటెక్నిక్ కళాశాల) చిన్న నారాయణపురం, నార్కెట్‌పల్లి నందు హాజరు కావాలని తెలిపారు. అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు అరుహుల జాబితా ప్రదర్శిస్తామని, ఈ అవకాశాన్ని అర్హులైన వారందరూ వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## బిజెపి మండల ప్రభారి రాక

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 29

మండల ప్రభారి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీదేవి బుధవారం నార్కట్‌పల్లికి విచ్చేస్తున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆమె పర్యటన కార్యక్రమంలో భాగంగా నార్కట్పల్లిలో గల శ్రీవారిజాల వేణుగోపాల స్వామి దేవాలయ సందర్శనం,హైదరాబాద్ శ్రీ పెద్దమ్మ తల్లి గుడిని రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా కూల్చిన విషయం అందరికి తెలిసిందే కావున రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం, రేషన్ షాపుల సందర్శన అనంతరం ఎస్సి కాలనీ సందర్శించడం ఉంటాయి కావున జిల్లా, మండల పార్టీ నాయకులు, బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

## చంద్రాన్ని సన్మానించిన కుమ్మర సంఘం నాయకులు

చిట్యాల, జులై 29, ప్రభాతవార్త

సామాజిక సేవలకు గాను స్థానిక శాలివాన కుమ్మరుల సంఘం నాయకుడు తాడూరు చంద్రం కు శ్రీ గౌతమేశ్వర సాహితీ సేవా సంస్థ ఇటీవల కీర్తిరత్న పురస్కారం అందచేశారు. కుమ్మర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తాడూరు చంద్రమును శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఒరుగంటి గోపాల్, గుమ్మడిల్లి భాస్కర్, తాడూరు ఆంజనేయులు, బలరాం, తాడూరు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాయకులను కలిసిన దైద రవీందర్

.. ప్రభాతవార్త నకిరేకల్ జులై 29

ఈరోజు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, సిడబ్ల్యూసి సభ్యులు చల్లా వంశీధర్ రెడ్డి,ను కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందించారు, అనంతరం వారికి సన్మాన కార్యక్రమం చేసిన.దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ.

## పట్టాభి రాముని మాస కళ్యాణోత్సవం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 29

మండలంలోని చిన్నతుమ్మలగూడెం,కక్కిరేణి శివారులో కొలువై ఉన్న అనంత స్వర్ణగిరి శ్రీ పట్టాభి సీతా రామచంద్ర స్వామి వారి దేవాలయము, శ్రీ మహా లక్ష్మీదేవి అమ్మ వారి దేవాలయంలో శ్రావణ మాసం శుద్ధనవమి శనివారం ఆగస్టు 02న ఉదయము 10:31 ని శ్రీ శ్రీ పట్టాభి సీతా రామచంద్ర స్వామి వారి మాస కళ్యాణం మహోత్సవం జరుగునని ఆలయ నిర్వాహకులు శ్రీరామదాసు సేవా సమితి అధ్యక్షులు ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అనుగ్రహాన్ని పొందగలరని,ఆసక్తి గల దంపతులు కళ్యాణంలో పాల్గొనాలనుకునే వారు 9849383621 పై సంప్రదించాలని కోరారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు, అన్నదానము కలదని తెలిపారు.

## స్వాతికి నివాళులు అర్పించిన రేగట్టె

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 29

మండలంలోని చిప్పలపల్లి గ్రామానికి చెందిన పనస ప్రభాకర్ సతీమణి పనస స్వాతి(25 సంవత్సరాలు) మరణించగా ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి.ఆయన వెంట మాజీ ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, పాశం సత్తిరెడ్డి ,పనస శ్రీనివాస్, బత్తుల రమేష్, పనస శేఖర్, కసిరెడ్డి సుధాకర్ రెడ్డి ,పనస వాసు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి ముందూ శుభ్రతే లక్ష్యం కమిషనర్ హన్మంతరెడ్డి

*.సూర్యాపేట జూలై 29 ప్రభాతవార్త :*

ప్రతి పౌరుడు తన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో ముందుండాలని మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక 1వ వార్డులో 100 రోజుల పట్టణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం పట్టణాలను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు ముందుకొస్తే, ప్రజలు కూడా సమానంగా స్పందించి సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. కాలనీల్లో తడి,పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. మురుగు కాలువల నియమిత నిర్వహణ, దోమల నివారణ చర్యలపై ఆయన ప్రత్యేకంగా వివరించారు.ప్రజలతో మున్సిపల్ సిబ్బంది నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకొని ఆయన స్పందించారు.పట్టణ శుభ్రత సామూహిక బాధ్యత అన్నారు. ప్రజలు మాకు



తోడుగా ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందని కమిషనర్ హన్మంతరెడ్డి స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ , మున్సిపల్ అధికారులు డి.ఇ.సత్యారావు ,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,ఏ.ఇ .తిరుమలయ్య ,గౌసుద్దీన్ ,అజీముద్దీన్ ,వార్డు అధికారి నరేష్ ,టీఎంసీ శ్వేత,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ సిబ్బంది, హెల్త్ వర్కర్లు, కాలనీ మహిళలు, స్థానిక యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

## గత పాలకుల నిరక్ష్యం వల్లే తిరుమలగిరి పట్టణం అభివృద్ధి శూన్యం

*తిరుమలగిరి జూలై 29 ప్రభాతవార్త.*



గత పాలకులు కేవలం స్కీములు స్కాములు మీదనే వారి జాషా ఉండేదని అభివృద్ధి చేయాలని సోయి వారికి ఎన్నడూ లేదని తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జమిలాల్ విమర్శించారు.మంగళవారం నాడు తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ లో నిరసన కార్యక్రమాలు చేస్తున్న నాయకులు పది సంవత్సరాలు ఏం చేశారని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే మున్సిపాలిటీ అభివృద్ధి పనులుకు శ్రీకారం చుట్టిందని సుందరయ్య కాలనీలో మూడవ వార్డులో డ్రైనేజీ కాలువల నిర్మాణం జరుగుతున్నదని అవి పూర్తి కాగానే సిసి రోడ్లో నిర్మాణం జరుగుతుందని చెప్పారు.

## నల్ల బెల్లం పట్టివేత

### ఎస్సై టి అజయ్ కుమార్

*మోతె...జూలై 28 ప్రభాత వార్త..*

. మండల కేంద్రంలో విశ్వసనీయ సమాచారం మేరకు పోలీస్ స్టేషన్ ముందు వాహనాల తనిఖీ లో భాగంగా గిళి04గిదీ3583 ఆటోలో సార తయారీకి ఉపయోగించి సుమారుగా మూడు క్వింటాల నల్లబెల్లాన్ని చాకచక్యంగా పట్టుకొని ఎస్ఐ ఆటోను సీజ్ చేసి, నలుగురుపై కేసు నమోదు చేశారు. వెంకటరమణ అనే బెల్లం వ్యాపారి ఆటో డ్రైవర్ బెల్లం తరలించడానికి రమ్మని చెప్పగా డ్రైవర్ నిరాకరించగా తన ఎక్కువ మొత్తంలో ఆశ చూపెట్టిన వ్యాపారి కిరాయి తెప్పించుకొని డ్రైవర్ తో పాటు ఇద్దరు ఫ్రెండ్స్ ని సపోర్టుగా తీసుకురావడం జరిగిందని తెలిపారు. పది బస్తాల నల్ల బెల్లం సీజ్ చేసి, నలుగురిపై ఎఫ్ఆర్ నమోదు చేసినట్టు ఎస్సై టి అజయ్ కుమార్ తెలిపారు.

## కస్తూర్బా లో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

*మాడుగులపల్లి, జులై 29ప్రభాతవార్త*



కస్తూర్భా గాంధీ భలికల పాఠశాల, కళాశాల లో, మిగిలిన సీట్ల భర్తీకి ఈ నెల 31 వ తారీఖు లోపు స్పాట్ అడ్మిషన్లను పొందవచ్చని,ఇంటర్ మొదటి సంవత్సరంలో, ఎంపిసి 11, బైపిసి 16, ఆరు, ఏడు తరగతులలో మిగిలిన సీట్ల లో ప్రవేశానికి, నేరుగా సర్టిఫికెట్ లతో శ్రీనివాస్ నగర్ మిర్యాలగూడ లో గల పాఠశాలలో సంప్రదించాలని, ఎస్ ఓ సునీత ప్రకటనలో తెలిపారు.

## సురక్షా భీమా యోజన కింద చెక్కు అందచేత



*మాడుగులపల్లి, జులై 29ప్రభాతవార్త*

మండలంలోని, కుక్కడం గ్రామానికి చెందిన, బొంగరాల సతీష్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా, అతని పేరున సురక్షా భీమా యోజన ఇన్సూరెన్స్ కింద రెండు లక్షల రూపాయలను, మృతుని భార్య, నామిని అయిన నాగమనికి మంగళవారం కుక్కడం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద, వేములపల్లి ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ రమేష్,అందచేశారు.వారి వెంట మాడుగులపల్లి ఏపీఎం చంద్రశేఖర్, సీసీ సైదులు, నాగయ్య తదితరులున్నారు.

## తెలుగు జాతి గర్వించదగ్గ కవి సి నా రే

*మిర్యాలగూడ. జూలై 29 ప్రభాతవార్త*



ప్రముఖకవి, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత ఆచార్య సింగిరెడ్డి నారాయణరెడ్డి తెలుగు జాతి గర్వించదగ్గ కవి అని ప్రధానోపాధ్యాయులు గుడిపాటి కోటయ్య యాదవ్ కొనియాడారు. మంగళవారం సి నా రే 94వ జయంతి పురస్కరించుకొని మిర్యాలగూడ మండలం జప్తి వీరప్ప గూడెం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల తో కలిసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోటయ్య యాదవ్ మాట్లాడుతూ సినారె కలానికున్న ప్రత్యేకత శబ్దశక్తి అర్థ యుక్తని, సినారే తన రచనల ద్వారా తెలుగు సాహిత్యానికి ఎనలేని కృషిచేశారని కొనియాడారు. యువకులకు యువ సాహితీవేత్తలకు వారు రాసిన ఆధునికాంధ్ర కవిత్వం సాంప్రదాయాలు ప్రయోగాలు అన్న సిద్ధాంత గ్రంథం నేటికీ ప్రామాణికంగా ఉండటం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎడవల్లి దామోదర్ రెడ్డి, పి జగదీశ్వర్ రెడ్డి, ఒట్టె మాధవి, టి శ్రీనివాసరెడ్డి, రవికుమార్, రేణుక విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

*చౌటుప్పల్, జూలై 29 ప్రభాతవార్త*




చౌటుప్పల్ మండల వ్యాప్తంగా మంగళవారం నాగుల పంచమి వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. పట్టల్లో పాలు పోసి ప్రధాన ఆలయాల్లో నాగ దేవతరలకు అబిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నాగుల పంచమి సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో నాగ దేవతకు పంచామృతాలతో అబిషేకాలు నిర్వహించారు. నాగదేవత విగ్రహ దాత దండ హిమబిందు అరుణ్‌కుమార్ దంపతులు నాగదేవతకు ప్రత్యేక పూలజు నిర్వహించారు. వేడుకల్లో రామాలయ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి, అర్చకుడు పెద్ది కిషోర్‌శర్మ, కాంశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి, తూర్పాటి నర్సింహాతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అదే విధంగా పైలాన్ పార్కులోని పుట్ట వద్ద మహిళలు నాగ పంచమి వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో మాజీ కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన.

*.నూతనకల్.. జూలై 29 ప్రభాత వార్త.*

.మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో నేడు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పర్యటించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో



మాట్లాడుతూ మధ్యాహ్నం 12 గంటలకు మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో నూతన రేషన్ కార్డులు, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారని, 12:30 గంటలకు మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించు ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన,1:30 గంటలకు. దిర్శనపల్లి గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించు నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసే కార్యక్రమాలలో పాల్గొంటారని వారు తెలిపారు.కావున వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## పీ హెచ్ సి ని తనిఖీ చేసిన డీఎంహెచ్వో

*మిర్యాలగూడ. జూలై 29 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ పీ హెచ్ సి ని మంగళవారం నల్గొండ డీఎంహెచ్వో పుట్ల శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధుల నిర్మూలనకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ఇతర ఔషధాల నిల్వల లభ్యతను ధృవీకరించారు. జ్వరం కేసుల స్లైడ్‌లను పరిశీలించి మలేరియా డెంగ్యూ పరీక్షలు నిర్వహించారు. పరిధిలోని 13 రెసిడెన్షియల్ పాఠశాలలు. హాస్టళ్లలోని విద్యార్థుల ఆరోగ్య స్థితిని క్రమం తప్పకుండా పర్యవేక్షి ంచాలని ఆదేశించారు. ఆయన వెండిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ కేస రవి. డాక్టర్ నిపున్. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు గౌరవ వేతనం కల్పించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతి

*భువనగిరి, జూలై 29 ప్రభాతవార్త*

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రేషన్ డీలర్లకు కనీస గౌరవ వేతనం రూ.5 వేలు ఇవ్వాలని, క్వింటాకు 300 కమీషన్‌ను వెంటనే ప్రకటించి అందిచాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎలుగల రాజయ్య రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి విన్నవించారు. మంగళవారం భూదాన్‌పోచంపల్లిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రికి విన్నవించారు. సానుకూలంగా స్పందించి అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రాజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గోస్కొండ సంజీవరావు, రాష్ట్ర కార్యదర్శి సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పోచంపల్లి మండల అధ్యక్షులు లక్ష్మీపతి, ప్రదాన కార్యదర్శి కొయ్యడ నర్సింహా, కొత్త బాలరాజుగౌడ్, బాలరత్నం, దూడల బుచ్చయ్య, వెన్‌రెడ్డి సురేష్‌కుమార్, శ్రీను, జాహంగీర్‌లతో పాటు పోచంపల్లి, బీబీనగర్, వలిగొండ, చౌటుప్పల్, నారాయణపురం మండలాలకు చెందిన రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



# రేషన్ కార్డుల పంపిణీ నిరంతరంగా కొనసాగుతుంది

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి

*భూదాన్ పోచంపల్లి ,జూలై 29 ప్రభాతవార్త :*

రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి నియోజకవర్గ పరిధిలోని పోచంపల్లి మండల కేంద్రంలోనీ బాలాజీ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మంత్రి





మాట్లడుతూ అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతినెల ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ,తాము దారిద్ర రేఖకు దిగువనున్న అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించి రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు . రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుందని, గతంలో భువనగిరి నియోజకవర్గంలోని 70,265 కార్డులు ఉండేవని కొత్తగా 6166 కార్డులు ఇచ్చామని తెలిపారు.రేషన్ కార్డ్ యూనిట్స్ 19164, నెంబర్ ఆడిషన్స్ 22034, మొత్తం యూనిట్స్ 41198 అని తెలిపారు. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.భూనాది కాల్వ, ధర్మారెడ్డి కాల్వ, పిల్లాయిపల్లి కాల్వ పనులు జరుగుతున్నాయన్నారు. ఇంకా మిగిలిపోయిన కాలువలకు భూసేకరణ ఎంత త్వరగా చేస్తే అంత త్వరగా నిధులు అందించడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని అన్నారు.జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...గత ప్రభుత్వం 10 ఏండ్ల పాటు పేద వారి పై దృష్టి పెట్టలేదని ప్రజాపాలన పేదల ప్రభుత్వం వచ్చాక ప్రతి పేద వారు కడుపు నిండా అన్నం తినాలనే గొప్ప లక్ష్యంతో ఇందిరమ్మ రాజ్యంలో నూతన రేషన్ కార్డుల ద్వారా ప్రతి లబ్ధిదారుకు నెలకు 6 కిలోల చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదవారికి అందుతున్నాయని అన్నారు.అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వడమే లక్ష్యంగా తీసుకొని ప్రభుత్వం మహిళల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు.భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదని , ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి ఏ బియ్యంతో అయితే తింటున్నారో అదే విధంగా ప్రతి పేద ప్రజలు కడుపునిండా అన్నం తినాలని దృఢ సంకల్పనతో గొప్ప కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వచ్చిన మొదటిలోనే మహిళలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు.భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రం ప్రజాపాలనలో బాగంగా పేదలు, రైతులు,పై ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తూ అన్ని సంక్షేమ పథకాలతో ముందుకు తీసుకెళ్తుందన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ....అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఇది నిరంతర ప్రక్రియ ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు.రేషన్ కార్డు అనేది ఒక కల తదనగుణంగా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చి ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ఇంకను ఎవరైనా అప్లై చేసుకోతే మీ సేవ ద్వారా అప్లై చేసుకుంటే పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం అందిస్తున్న సకల సదుపాయాలు, విద్యా బోధన పై నమ్మకం పెరిగిందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు మంత్రుల చేతి మీదగా రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్. చౌహాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబురావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదివి ఉన్నతులుగా ఎదగాలి

## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

*మిర్యాలగూడ. జూలై 29 ప్రభాతవార్త*



విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతులుగా ఎదగాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం తుంగపహాడ్ ఆదర్శ పాఠశాల ఉత్తమ పాఠశాలగా ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. యువత చదువుతో పాటు నైపుణ్యాలు, ఆలోచన శక్తి పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్.రంజిత, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి. బ్రహ్మానంద రెడ్డి. పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు

# మద్యం మత్తులో వాహనాలు నడిపించడం ప్రమాదం.

*సూర్యాపేట జిల్లా.సూర్యాపేట జూలై 29 ప్రభాతవార్త:*

మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు, ఇతరులను ప్రమాదంలో పడేస్తున్నారు అని, ప్రమాదాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రతి రోజూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నాం అని ఎస్పి నరసింహ ఐపిఎస్ తెలిపినారు. గత వారం రోజులుగా 350 మంది పై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేశాను అన్నారు, జరిమానా మార్పు కోసమే అన్నారు. ఎవ్వరూ కూడా మద్యం మత్తులో వాహనాలు తోలవద్దు అని ఎస్పి కోరారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పలుమార్లు పట్టుబడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు అని ఎస్పి గారు హెచ్చరించారు. రోడ్లపై ప్రయాణ సమయంలో ముందు జాగ్రత్తలతో ప్రమాదాలు నివారించవచ్చు అని తెలిపినారు.



# విశ్వవిద్యాలయాలు అభ్యున్నతిలో సైతం తోడ్పడాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 29*

విశ్వవిద్యాలయాల వేదికగా ప్రజా విచారణ చేపడుతున్న తెలంగాణ విద్యా కమిషన్ నేడు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం లో ప్రజా విచారణ చేపట్టింది. తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, కమిషన్ సభ్యులు ఆచార్య పి ఎల్ విశ్వేశ్వర రావు, డా చారకొండ వెంకటేష్,జ్యోత్స్న శివారెడ్డి లు ప్రజా విచారణ చేపట్టారు. ఉదయం విశ్వవిద్యాలయం చేరుకున్న కమిషన్ సభ్యులు విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలను సందర్శించి మౌలిక వసతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. మొదట విశ్వవిద్యాలయ ప్రస్థానం ప్రస్తుత స్థితిగతులపై ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం అధికారులు విశ్వవిద్యాలయ అధ్యాపక,బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులతో విశ్వవిద్యాలయంలో నెలకొన్న వివిధ సమస్యలు,అవసరాలపై ప్రజా విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ తెలంగాణ సాధనలో ప్రముఖ పాత్ర పోషించిన విశ్వవిద్యాలయాలు అభ్యున్నతికి సైతం తోడ్పడాలన్నారు. విద్య విముక్తి, అభ్యున్నతికి,దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించే ఉత్తమ సాధనంగా , నైపుణ్యాలను అందించి నైతికత, సమతా భావన, దేశభక్తిని పెంపొందించే గురుతర బాధ్యత విశ్వవిద్యాలయాలపై ఉందన్నారు. అనంతరం కమిషన్ విద్యార్థులు అధ్యాపకులు బోధనేతర సిబ్బంది , విద్యార్థి సంఘాలతో పాటు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యంతో తమ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ కళాశాలలు, క్రీడా సదుపాయాలు, హాస్టల్లో నెలకొన్న సమస్యలపై కమిషన్ ముందు ఉంచారు. సదుపాయాలతో పాటు పోటీ పరీక్షల సమాయత్తానికి వెసులుబాటు కల్పించాలని కోరారు.ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు రియంబర్స్మెంట్ 4 సంవత్సరాల బకాయిల వల్ల తాము ఎదుర్కొంటున్న సమస్యలను కమిషన్ ముందు ఉంచారు. కాంట్రాక్ట్ మరియు పార్ట్ టైం అధ్యాపకులు తమ సమస్యలను కమిషన్కు వివరిస్తూ సర్వీసుల క్రమబద్ధీకరణతో పాటు, సర్వీస్ గుర్తింపు ద్వారా తమకు న్యాయం చేయాలని కమిషన్ కోరారు. అవుట్సోర్సింగ్ విధానం ద్వారా 250కి పైగా ఉన్న అవుట్సోర్సింగ్ ఉద్యోగులు మూడు అంచల వేతన విధానం ద్వారా ఉద్యోగులు నష్టపోతున్నట్లు ఔట్సోర్సింగ్ ఏజెన్సీ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, ప్రిన్సిపాల్ డా శ్రీదేవి, డా అరుణప్రియ,, ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఆచార్య ఆకుల రవి, ఆచార్య రేఖ, డా మదిలేటి, డా మిరియాల రమేష్, డా దోమల రమేష్ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లపై బిజెపి వైఖరిని తెలపాలి

*చౌటుప్పల్, జూలై 29 ప్రభాతవార్త*

బీసీల రిజర్వేషన్లపై కేంద్రంలోని బిజెపి తన వైఖరిని స్పష్టం చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగారెడ్డిగూడెంలోని ఎంఎస్ ఫంక్షన్ ఎనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ంష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ల అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపితే కేంద్రంలోని బిజెపి స్పష్టత ఇవ్వకుండా నాన్చుడి దోరణిలో తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందన్నారు. వెంటనే తమ విధానాన్ని బయట పెట్టాలన్నారు. సిగాచి పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంలో నేటికీ 50 మంది మృతి చెందినా ఆకుటుంబాలకు అందవలసిన ఆర్థిక సహాయం అందించలేదన్నారు. తక్షణం ప్రభుత్వం చొరవ తీసుకుని మృతుల కుటుంబాలకు అండగా నిలవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, జనిగల పెంటయ్య, బూర్గు కృష్ణారెడ్డి, దాసరి పాండు, గుంటోజు శ్రీనివాసచారి, మండల కార్యదర్శి గంగదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, రామేశ్వరీ తదితరులున్నారు.



## హుజూర్ నగర్ లో చేయూత పెన్షన్ దారుల సన్నాహ సభ జయప్రదం చేయండి

*అనంతగిరి జులై 29 ప్రభాత వార్త:*
హుజూర్ నగర్ లో ఆగస్టు 1న నిర్వహించనున్న వికలాంగుల చేయూత పెన్షన్దారులు సన్నాహక సభ ఉందని, సభను విజయవంతం చేయాలని, సభకు విచ్చేస్తున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వస్తున్నాడని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోజిల్లా అధికార ప్రతినిధి, కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి ఏపూరి రాజు, వీహెచ్పీఎస్ రాష్ట్ర మహిళ నాయకురాలు రావి స్నేహలత చౌదరి ఆధ్వర్యంలో గ్రామాల వారిగా వృద్ధులు ఒంటరి మహిళలు వితంతువులు వికలాంగుల నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులు చేయూత పెన్షనాదారులతో వికలాంగులు,



వృద్ధులు, ఒంటరి మహిళల చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి18 నెలలైనా పెన్షన్ పెంచకపోవడం దారుణమన్నారు. వికలాంగులకు తా రూ.4016 ఉన్న పెన్షన్ రూ.6000 చేయూత పెన్షన్ దారులకు రూ.4000 ఇస్తామని నమ్మించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక పెన్షన్ దారులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోటు బడ్జెట్ లో ఆంధ్ర ప్రదేశ్ లో పెన్షన్ పెంచి ఇస్తుంటే మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణలో పెన్షన్ పెంచకుండా ఎమ్మెల్యేల జీతాలు మాత్రమే పెంచుకుంటూ తెలంగాణ కో కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ దారులను మోసం చేస్తోందన్నారు. పద్మశ్రీ మందకృష్ణ నాయకత్వంలో పెన్షన్ పెంచడం కోసం జరుగుతున్న పోరాటంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని, ఆగస్టు 1న హుజూర్ నగర్ సన్నాహక సభకు విచ్చేస్తున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండపల్లి సూరి, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు ఆకారపు కొండలు, వివిధ గ్రామాలల్లో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతి మృతి పట్ల సంతాపం తెలిపిన చిరుమర్తి



*నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 29*
మండలంలోని చిప్పలపల్లి గ్రామానికి చెందిన పనసం స్వాతి మంగళవారం ఆకస్మికంగా అకాల మరణం చెందారు. సమాచారం తెలుసుకున్న నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి ఓదార్చారు. ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొని నివాళులు అర్పించారు.

## కార్యకర్తలంతా పార్టీలోనే కొనసాగుతున్నారు



*చెన్నారావుపేట, జులై 29, ప్రభాతవార్త*
గ్రామానికి చెందిన కార్యకర్తలంతా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారని మండలంలోని జీడిగడ్డతండా గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు బోంద్యాలు అన్నారు. గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు బిజెపిలో చేరారని వచ్చిన ఘటన నేపథ్యంలో మంగళవారం గ్రామంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారం, ప్రోత్సాహంతో గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. మొదటి నుండి పార్టీని నమ్ముకొని పనిచేస్తున్నారన్నారు. అలాంటిది బిజెపిలో చేరారని చెప్పడం సరికాదన్నారు. ఇక ముందు కూడా కార్యకర్తలు పార్టీలోనే ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుగులోతు శ్రీను, గుగులోతు లచ్చిరామ్, గుగులోతు వీరస్వామి, భూక్య రాములు, గుగులోతు హరి, నర్సింహా, విష్ణు, రవి తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

*చెన్నారావుపేట, జులై 29, ప్రభాతవార్త*
దొంగతనం చేసిన కేసులో ఒకరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్‌రెడ్డి మంగళవారం తెలిపారు. మహారాష్ట్రకు చెందిన బాల ధనిరామ్ బానోతు గత ఏడాది తోపనగడ్డతండా గ్రామంలో బాదావత్ సునీత ఇంట్లో చోరికి పాల్పడ్డాడు. రెండు జతల బంగారు కమ్మలు, 20 గ్రాముల వెండి పట్టిలను అపహరించుకుపోయాడని తెలిపారు. అప్పటి నుండి దొరకకుండా తప్పించుకొని తిరుగుతున్నాడని జల్లి గ్రామంలోని క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించాడన్నారు. వెంటనే అనుమానం వచ్చి అతన్ని పట్టుకొని విచారించగా తోపనగడ్డతండాలో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. వెంటనే అతన్ని అరెస్టు చేసి సోమవారం రాత్రి రామాండ్ పంపినట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాలి



*నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 29*
మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయంను సందర్శించడానికి వెళ్తున్న తెలంగాణ రాష్ట్ర విద్య కమిషన్ సభ్యులు డా॥చారకొండ వెంకటేష్, ఆచార్య పిఎల్. విశ్వేశ్వర రావులను మార్గ మధ్యలో యువజన నాయకులు వడ్డేపల్లి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి మండలంలో ఉన్నటువంటి విద్య సమస్యలపై చర్చించి విద్యార్థులకు నాణ్యతమైన ఆహారం విద్యను అందించాలని కోరారు. అదే విధంగా నార్కట్‌పల్లి మండలలో ఉన్నటువంటి గురుకుల పాఠశాల కళాశాలలో ఉన్నటువంటి వైపల్యాలను వివరిస్తూ తెలియజేసారు. విద్య కమిషన్ సభ్యులు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే వివిధ పాఠశాలాలను సందర్శించి సమస్యలను పరిష్కరిస్తాము అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మైనార్టీ నాయకులు ఎస్‌కె. జానీ, బోడ నవీన్, ముప్పిడి కుమార్, కొత్తూరు నవీన్ , బోడ రాఖీ తదితరులు పాల్గొన్నారు.

## గంధ మల్ల ప్రాజెక్టును పూర్తి చేస్తాం...
## నూతన రేషన్ కార్డుల పంపిణీ : ఉత్తమ్



*ఆలేరు జులై 29 ప్రభాతవార్త*
ఆలేరు నియోజకవర్గంలో గంధ మల్ల రిజర్వాయర్ 500 కోట్లు, భూమి కొనుగోలుకు 27 కోట్లు నిధులు మంజూరు చేసి రిజర్వాయి పనులు పూర్తి చేస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. మంగళవారం ఆలేరు పట్టణంలో దినేష్ గార్డెన్ లో ఆహార భద్రత కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు బంగారు భవిష్యత్ ఉందని, ఆలేరు అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉండేవని, మా ప్రభుత్వం అధికారం చేపట్టిన 18 నెలలలోనే 7 లక్ష 95 వేల రేషన్ కార్డు ఇచ్చిన ఘనత ఇందిరమ్మ రాజ్యం తోనే సాధ్యమైందని అన్నారు. ప్రతి పేదోడు సన్న బియ్యం ఇష్టంతో తింటున్నారని పేర్కొన్నారు

జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...గత ప్రభుత్వం 10 ఏండ్ల పాటు పేద వారి పై దృష్టి పెట్టలేదని ప్రజాపాలన పేదల ప్రభుత్వం వచ్చాక ప్రతి పేద వారు కడుపు నిండా అన్నం తినాలనే గొప్ప లక్ష్యంతో ఇందిరమ్మ రాజ్యంలో నూతన రేషన్ కార్డుల ద్వారా ప్రతి లబ్ధిదారుకు నెలకు 6 కిలోల చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదవారికి అందుతున్నాయని అన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వడమే లక్ష్యంగా తీసుకొని ప్రభుత్వం మహిళల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు. ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ... తెలంగాణ పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదని , ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి ఏ బియ్యంతో అయితే తింటున్నారో అదే విధంగా ప్రతి పేద ప్రజలు కడుపునిండా అన్నం తినాలని దృడ సంకల్పనతో గొప్ప కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వచ్చిన మొదటిలోనే మహిళలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు.

## నాయకపోడు పాఠశాలలో వనమహోత్సవ వేడుకలు

*చెన్నారావుపేట, జులై 29, ప్రభాతవార్త*



మండలంలోని పాపయ్యపేట గ్రామశివారు నాయకపోడు ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. వన మహోత్సవంలో భాగంగా పాఠశాల హెచ్ఎం బొమ్మెర సతీష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. చెట్ల వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని కాపాడుకొని పర్యావరణాన్ని పెంపొందించాలన్నారు. విద్యార్థులు బాల్యం నుండే పర్యావరణంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు జాటోతు పద్మ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఇండ్ల సమ్మయ్య, వెంకటమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## బయ్యన్నను పరామర్శించిన భరత్

*నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 29*



నల్గొండ ఐకాన్ హాస్పిటల్ లో స్వల్ప అనారోగ్య కారణంగా చికిత్స పొందుతున్న సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి బయన్నను నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ మంగళవారం పరామర్శించి ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.

## గురుకుల కళాశాలలో ప్రవేశానికి స్పాట్ అడ్మీషన్లు

*చెన్నారావుపేట, జులై 29, ప్రభాతవార్త*
మండల కేంద్రం చెన్నారావుపేటలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల(దుగ్గొండి మండలం) కళాశాలలో చేరేందుకు స్పాట్ అడ్మీషన్లు ఉన్నట్లు ప్రిన్సిపాల్ జయలక్ష్మి తెలిపారు. కళాశాలలోని ఎంపిసిలో 16, బిపిసిలో 21 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. 2024-25 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన బాలికలు తగు సర్టిఫికెట్లతో ఈ నెల 31న జరిగే స్పాట్ అడ్మీషన్లకు హాజరై అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.